## సీ-విజిల్ పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం : కలెక్టర్



16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20, అక్టోబర్ 2023 | 16 పేజీలు





# హ్యాట్రిక్‌పై దృష్టి

- 6గురు అభ్యర్థులు మూడవసారి పోటీ
- గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు





ప్రభాతవార్త సూర్యాపేట : నల్లగొండ జిల్లాలోని 12 నియోజవర్గాల్లో బిఆర్ఎస్ తరపున 6గురు అభ్యర్థులు మూడవసారి ఎన్నికల బరిలో నిలిచారు. హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ప్రచార హోరు పెంచారు. బిఫామ్స్ తీసుకున్న తర్వాత ప్రచారం ఊపందుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈసారి ఎన్నికలను బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఉత్కంఠత నెలకొంది. ఇండియా, పాకిస్తాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే ఎంత ఉత్కంఠత నెలకొంటుందో జరగబోయే ఎన్నికల్లో కూడా రాజకీయ పక్షాల మధ్య అంత పోటీ నెలకొంది. క్రికెట్ మ్యాచ్‌లో బౌలర్ వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లను పడగొడితే హ్యాట్రిక్ సాధించినట్లు పేర్కొంటారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 6గురు బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా మూడవసారి గెలుపొంది హాట్రిక్ సాధించే దిశగా పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

వివరాలు 2 పేజీలో...

## రూ.26 కోట్ల విలువైన బంగారం, వెండి పట్టివేత





చిట్యాల, నల్లగొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త : నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై గురువారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 26 కోట్ల రూపాయలకు పైగా విలువగల బంగారం, వెండి లభ్యమయ్యింది. నార్కట్పల్లి సీఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో హైవే రోడ్డుపై నార్కట్‌పల్లి సిఐ మహేష్ చిట్యాల-2 ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

2లో...

## కోదాడ బిజెపి పగ్గాలు రాజు చేతికి..?

- పార్టీ నియోజకవర్గ సీనియర్లు సైతం మద్దతు తెలిపినట్లు సమాచారం
- కోదాడలో తప్పని త్రిముఖ పోరు
- బిజెపి వైపు చూస్తున్న యువత

2లో...



కోదాడ రూరల్ ప్రభాతవార్త : ఆంధ్ర సరిహద్దు ప్రాంతం, తెలంగాణ ముఖ ద్వారమైన కోదాడ రాష్ట్ర రాజకీయాలలో ఒక ప్రత్యేకమైన శైలిని కలిగి ఉంటుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటులో ఇక్కడ నాయకులు, ప్రజలు కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు ఆచితూచి ఎమ్మెల్యే అభ్యర్థులను ఇక్కడ బరిలో నిలుపుతున్నాయి.

## అంతర్గత విభేదాలతో సర్వసభ్య సమావేశం వాయిదా

- సభ నియమాలు పాటించకుండా రగడ
- మైక్ ఇవ్వాలంటూ స్టేజీపై అడ్డంగా పడుకొని నిరసన
- గో అవుట్ అనడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పిటిసి

మునుగోడు, ప్రభాతవార్త : అధికారుల, ప్రజా ప్రతినిధుల మధ్య అంతర్గత విబేధాలు ఒక్కసారిగా ఉప్పెనగా మారి సర్వసభ్య సమావేశం వాయిదాకు దారి తీసింది. గురువారం మండల ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన జరిగే సమావేశం విద్యుత్ అంతరాయం వలన ఆలస్యంగా సభ ప్రారంభమైంది.



2లో...

# హ్యాట్రిక్‌పై దృష్టి

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట నుండి మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి నుండి గాదరి కిశోర్‌కుమార్, మిరా ్యలగూడ నుండి నలబోతు భాస్కర్‌రావు, దేవరకొండ నుండి రవీంద్రకుమార్, భువనగిరి నుండి పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆలేరు నుండి గొంగడి సునిత మూడవసారి ఎన్నికల బరిలో నిలిచారు. గత దశాబ్దకాలంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఆయా నియోజకవర్గాల్లో ఎమె ్మల్తే ్యలుగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రచారంలో ఆయుధాలుగా ఉపయోగించి గెలుపొందేందుకు ప్రయత్నిస్తునా ్నరు. అంతేగాకుండా బిఆర్ఎస్ మేనిఫెస్టోను కూడా ప్రజలకు అర్థమయ్యేలా అధికారంలోకి రాగానే తప్పనిసరిగా అమలు జరుపుతామని ప్రజలకు హామీ ఇస్తునా ్నరు. ఈ క్రమంలోనే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించవచ ్చనే విశ్వాసం, నమ్మకంతో 6గురు అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేట, భువనగిరి నియోజకవర్గాల్లో సభలు నిర్వహించారు. మిర్యాలగూడ, తుంగతుర్తి, ఆలేరు, దేవరకొండల్లో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కెసిఆర్ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభల నిర్వహణపై అభ్యర్థులు దృషి ్ట కేంద్రీకరించారు. మూడవసారి అధికార పగ్గాలు చేపట్టిహ్యాట్రిక్ సాధించాలని ముఖ్యమంత్రి ఉన్నట్లుగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 6గురు అభ్యర్థులు గెలుపొంది హ్యాట్రిక్ సాధించే పట్టు ్టదలతో ముందుకు సాగుతున్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలు ఆదరిస్తారనే నమ్మకంతో అభ్యర్థులు ఉన్నారు. అసమ్మతివాదులను, పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గెలుపు ఓటములు ఓటర్లు నిర్ణయించనున్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి 2001లో రాజకీయ రంగప్రవేశం చేశారు. 2014లో సూరా ్యపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుపై ఆయన విజయం సాధించారు. 2018లో తిరిగి సూర్యాపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిపై గెలుపొందారు. ప్రస్తుతం 3వసారి అదే నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలిచారు. తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ 2014లో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి అద్దంకి దయాకర్‌పై గెలుపొందారు. రెండవసారి 2018లో కూడా కిశోర్‌కుమార్ దయాకర్‌పై విజయం సాధించారు. విద్యార్థి సంఘంలో చురుకుగా పాల్గొని రాజకీయ రంగప్రవేశం చేసిన కిశోర్‌కుమార్ మూడవసారి తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలిచారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ 1997లో రాజకీయ రంగప్రవేశం చేశారు. 2014లో సిపిఐ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2016లో బిఆర్ఎస్‌లో చేరారు. 2018లో బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ఆయన తిరిగి ఎన్నికల బరిలో నిలిచారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నలబోతు భాస్కర్‌రావు 2014లో మిర్యాలగూడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో అదే నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ ్యర్థి ఆర్.కృష్ణయ ్యపై గెలుపొందారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగడి సునిత మహేందర్‌రెడ్డి 2014లో మొదటిసారిగా గెలుపొందారు. 2001లో ఆమె టిఆర్ఎస్‌లో చేరింది. 2018లో కూడా అదే నియోజకవర్గం నుండి రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మూడవసారి ఎమ్మెల్యే అభ ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచింది. భువనగిరి ఎమ్మెలే ్యగా పైళ్ల శేఖర్‌రెడ్డి 2014, 2018లలో రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 3వసారి ఎన్నికల బరిలో బిఆర్ఎస్ తరపున పోటీలో నిలిచారు. ఈ ఆరుగురు అభ్యర్థులు ఎలాగైనా హ్యాట్రిక్ సాధించాలనే సంకల్పంతో అందరినీ కలుపుకుపోతూ గెలుపుకు బాటలు వేసుకుంటున్నారు.

## కోదాడ బిజెపి పగ్గాలు రాజు చేతికి..?

మొదటి పేజీ తరువాయి

దానిలో భాగంగానే గత కొంతకాలంగా సరైన అభ్యర్థి లేక జాతీయ పార్టీ బిజెపి కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూ వచ్చింది. గ్రామాలలో పట్టణాలలోసరైన క్యాడర్ ఉన్నప్పటికీ వాటిని నడిపించే నాయకుడు లేకపోవడంతో గత కొంతకాలంగా బిజెపి కార్యకర్తలు నాయకులు నిరుత్సా హపడుతూ వస్తున్నారు. జాతీయ స్థాయిలో బిజెపి ఉన్నప్పటికీ, కోదాడలో మాత్రం ఒక బలమైన అభర్థిని ఏర్పాటు చేయడంలో ఆ పార్టీ నాయకులు విఫలం చెందుతున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఒక చర్చ ఉండేది, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సారధ్యంలో ఒక యువ కెరటం కోదాడలో దూసుకు వచ్చింది. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీని సవాలు చేస్తూ ఆ యువ నాయకుడు చేసిన కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రతిపక్ష పార్టీ నాయకురాలు సైతం అధికార పార్టీని విమర్శించలేక నిశ్శబ్ధంగా ఉన్న తరుణంలో జాతీయ పార్టీ నాయకుడి బండి సంజయ్ ఆధ్వర్యంలో తనదైన శైలిలో ప్రభుత్వ అవినీతిని వెంటపడుతూ ప్రశ్నించడమే తన నైజంగా మార్చుకొని కార్యకర్తలకు నాయకులకు ఉత్సా హాన్ని నింపి మీ వెంట నేను ఉన్నానంటు మందుకు నడిచి గ్రామాలలో పట్టణాలలో పార్టీని బలోపేతం చేసిన ఆ యువ నాయకుడు ఓర్స్ వెల్లంగి రాజు, రాష్ట్ర పార్టీ అధిష్టానం పరిశీలించిన పేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కోదాడలో బరిలో దించుతున్న పేరు ఇదే కావడంతో బిజెపి కార్యకర్తలు నాయకులు ఆనందానికి అవధులు లేవు. ఇన్ని రోజులు స్తబ్దంగా ఉన్న పార్టీ క్యాడర్లో జోష్ పెరిగిందని ప్రధాన అధికారి పార్టీ ప్రతిపక్ష పార్టీకి ధీటుగా ఢీకొట్టగల నాయకుడు రాజు అని కార్యకర్తలు నాయకులు చర్చించుకుంటున్నారు. గతంలో పోడు భూముల విషయంలో జైలు జీవితం గడిపి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఆర్థికంగా కేసులు పరంగా ఇబ్బందులకు గురిచేసిన పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకుడు రాజు అని, అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటానని తప్పనిసరిగా కోదాడలో కాషాయం జెండా రెపరెపలాడడం ఖాయమని ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీంతో కోదాడలో పార్టీ గెలుపు ముఖ్యమని భావించిన సీనియర్లు సైతం రాజుకు మద్దతు తెలిపేందుకు సిద్ధమయ్యారని పార్టీ అధిష్టానానికి సైతం ఇదే మాట చెప్పారని సమాచారం. దీంతో పార్టీ సీనియర్లు ఆశీస్సులతో రంగంలోకి దిగుతున్న రాజు టికెట్ పొందితే గెలుపు ఆపడం ఒక ఎవరి వల్ల కాదని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొంటున్నారు. బిజెపి నుండి రాజు బరిలో దిగుతూ ఉండడంతో ప్రధాన పార్టీలు సైతం అలర్ట్ అవుతాయని ప్రజలలో చర్చ జరుగుతుంది.

## క్యాడర్‌ను కాపాడుకుంటూ విజయందిశగా అడుగులువేద్దాం : వేముల



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త** : మొదటినుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న వారు విపక్షాలు చేప్పే మభ్యపెట్టే మాటలకు భయపడి పార్టీ మారనవసరంలేదని కాంగ్రెస్ పార్టీ నియ్జోకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నెమ్మాని గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మొదటినుండి కష్టపడి పార్టీకోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుందామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఎలాగైతే పూర్తి మెజార్టీతో ఆయనను గెలిపి ంచారో అదే విధంగా ఈ సారి కూడా ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. మన లక్ష్యం కేసీఆర్‌ను గద్దె దించడమేనని ఆయన అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పూర్తి కాని ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మొదటిసారి ప్రచారంలో బాగంగా మండలంలోని నిమ్మానిలో పర్యటించిన ఆయన గ్రామంలో నెలకొల్పబడిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ బుర్రి యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ బండ లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు దేవరపల్లి శ్రీధర్, బండ పద్మ, గోలి రజిత, రూపాని లింగస్వామి, మాజి వార్డు సభ్యులు ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పంగ రాజు, సర్వయ్య, బుర్రి మధుసూధన్, పెసరు వెంకట్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, వంశీధర్, కృష్ణ రెడ్డి, ఉపేందర్ తదితరులను ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య, మాంద్ర సర్పంచ్ దొండ సౌమ్య రమేశ్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, గ్రామ నాయకులు నర్సిం హ్మా, ఉయ్యాల శ్రవణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశం వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఎని ్నకల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయంగా ఎలాంటి సమస్యలు ప్రస్తావన చేయవద్దని గ్రామ సమస్యలపై సభ జరుగుతుందని సభా నియమాలు పాటించాలని ఎంపిడివో ఆర్.భాస్కర్ సభ మొదలులోనే ప్రజా ప్రతినిధులకు సూచన చేశారు. అధికారులు ఎజెండా అంశాలు తెలపకముందే మునుగోడు గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న గ్రామ పంచాయితీలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మైక్ ఇవ్వాలంటూ పట్టుబట్టి స్జేజీపై అడ్డంగా పడుకొని నిరనన తెలిపారు. ఎంపిడివో కలగజేసుకొని సభ నియామాలు పాటించాలని ఎజెండా పూర్తి కాగానే సమస్యలపై మైక్ ఇస్తామని చెప్పినా వినకుండా మైక్ ఇప్పుడే ఇవ్వాలంటూలేని ఎడల సమావేశం నుండి బయటకు వెళ్లిపోతానంటూ సర్పంచ్ వాదించాడు. అందుకు ఎంపిడివో సభలో న్యూసెన్ ్స వద్దు, గో అవుట్ అని సర ్పంచ్‌ను అన్నాడు. ఇందుకు సభలో స్టేజీపై ఉన్న జడ్‌పిటిసి సభ్యురాలు నారబోయిన స్వరూపారాణి ఎంపిడివోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ నుంచి గోఅవుట్ అంటారా అంటూ ప్రజా ప్రతినిధులను అవమానిస్తారా అని ప్రశ్నించారు. నేను ఎవరి పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదని నియమావళి ఉన్నందున ఎన్నికల మండల కన్వీనర్‌గా నిబంధనలు గుర్తు చేశానన్నారు. ఇదే సమయంలో జడ్‌పిటిసి, ఎంపిడివోల మధ్య మాటా మాటా పెరిగి తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. జడ్‌పిటిసికి మద్దతుగా కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి చెరుకు కృష్ణయ్య, జాల వెంకటేశ్వర్లు, తదితర ప్రజా ప్రతినిధులు మద్దతుగా నిలిచారు. దీంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎంపిపి కర్నాటి సా ్వమియాదవ్, తహసిల్దార్ నరేందర్‌లు సభు ్యలకు నచ్చచెప్పినప్పటికీ సభ నుండి వాకౌట్ చేసి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. ఎంపిపి పలుమార్లు సభకుహాజరు కావాలని ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఎంపిడివో క్షమాపణ చెబితే హాజరవుతామని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక తప్పనిసరి పరిస్థితుల్లో సభను వాయిదా వేశారు. కాగా తమ పట్ల అమర్యాదగా ప్రవర్తించిన ఎంపిడివో భాస్కర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రజా ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.

## రూ.26 కోట్ల విలువైన బంగారం, వెండి పట్టివేత



మొదటి పేజీ తరువాయి

ఇదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళుతున్న ఏపీ 39 టీజీ 8761 నెంబర్‌గల బొలెరోవాహనం, టిఎస్08యు జి 8122 నెంబర్‌గల బొలెరో వాహనాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈరెండు వాహనాల్లో సుమారుగా 40 కేజీల బంగారం, 190 కేజీల వెండి పెట్టెలో, సంచుల్లో లభ్యమయింది. వీటి విలువ సుమారుగా 26 కోట్ల పైగా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ బంగారు, వెండి తరలిసీపుకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఆ వాహనాల డ్రైవర్ల డ్రైవర్లు ఈశ్వర్ రంగారెడ్డి, అక్షిత్ వద్ద లేవు. కాగా ఇవి గుంటూరు చెందిన బివిసి లాజిస్టిక్ ద్వారా జువెలరీ దుకాణాలకు రవాణా అవుతున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు చిట్యాల పోలీసులు ఎఫ్ఎస్టీ ఫ్లయింగ్ సర్వేలెన్సు టీం ఇన్చార్జ్ ఆర్.కాళిదాసు సమాచారాన్ని అందజేశారు. అనంతరం బంగారు, వెండి ఆభరణాలున్న రెండు బొలెరో వాహనాలను నల్గొండలోని ఎన్నికల టాస్క్ ఫోర్స్ బృందానికి అప్పగించేందుకు పోలీసులు తరలించారు.





# మళ్లీ నన్ను అశీర్వదిస్తే అభివృద్ధిలో సాగర్ నియోజకవర్గాన్ని అగ్రభాగాన ఉంచుతా: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19:*

వచ్చే ఎన్నికల్లో మళ్లీ నన్ను అశీర్ధఇంచి గెలిపిస్తే నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగానా ఉంచుతానని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా బీఅర్ఎస్ ఎన్నికల మేనిపేస్టో కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏడుసార్లు ఎమ్మెల్యేగా, 16 సంవత్సరాలు మంత్రిగా పని చేసిన జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాతే హాలియాకు డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెంజ్ మార్కెట్ యార్డు, మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరరీ, అడిటోరియం, రైతు వేదికలు, నల్లెళ్లకల్లు లిఫ్ట్, డీ 8,9 లిఫ్ట్ ఏర్పాటుకు కృషి చేశానని, గ్రామ గ్రామాన సీసీ రోడ్డుల, డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాడుపడ్డానన్నారు.రాష్ట్రంలో బీఅర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధును 16వేలు, అసరా ఫించన్లు 5016, దివ్యాంగులకు 6016, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంటింటికి సన్నబియ్యం అందజేయడం జరుగుందన్నారు. బీఅర్ఎస్ మేనిపేస్టోను నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందజేయాల్సిన



బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, గజ్జెల చెన్నారెడ్డి, రవినాయక్, బహునూతల నరేందర్, వజ్జ ధనుంజయ్య, సాదం సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మారెడ్డి, కూరాకుల అంతయ్య, దూళిపాల రామచంద్రయ్య, కామెర్ల జానయ్య, బిక్ష్యనాయక్, నల్లగొండ సుధాకర్, మంద రఘువీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19:*



అగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన అనుముల మండలం చింతగూడెం స్టేజీ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన చింత రవీందర్‌రెడ్డి(28) హాలియా నుంచి చింతగూడెం గ్రామానికి వెళ్తుండగా స్టేజీ వద్ద ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో హాలియా ప్రభత్వ అస్పత్రికి తరలించారు. ఈమేరకు హాలియా ఎస్.ఐ. బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19:*

అనుముల మండలంలోని రామడుగు, శ్రీనాధపురం, పులిమామిడి గ్రామాల్లో ఉదయం 10 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ నున్నట్లు ఏపీఎం కళావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఇట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అర్హులైన వారికి రుణాలు మంజూరు - సుధా బ్యాంక్ ఎండి

*గరిడేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

అర్హులైన వారందరికి రుణాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు సుధా బా ్యంక్ మేనేజింగ్ డైరక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. గరిడేపల్లి లో గురువారం మహాలక్ష్మి శారీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతు వ్యాపార విస్తరణకోసం దుకాణదారులకు అవసరమైన రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు. దీంతో పాటు గృహ రుణాలు, ఆస్తిపై తాకట్టు రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ రుణాలు, బంగారు ఆభరణాలపై, కరెంటు, సేవింగ్ అకౌంట్‌పై యుపిఎ సేవల ద్వారా సులభంగా ఆన్‌లైన్ పేమెంట్స్ చేసుకోవచ్చన్నారు. ఖాతాదారులు, వినియోగదారుల అభివృద్ధే లక్ష్యంగా సుధా బా ్యంక్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈప్రాంత ప్రజలు, వ్యాపారస్తులు సుధా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుని వారి వ్యాపారంతో పాటు సుధా బ్యాంక్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అర్హులైన వారు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు తమ బ్యాంక్ చేయూతనందించేందు సిద్దంగా ఉందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ గుర్తింపుతో అన్ని ప్రభుత్వ బ్యాంక్‌లతో సమానంగా



మెరుగైన వడ్డీరేటుతో రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంక్ హుజుర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఇల్లింద్ర సురేష్, మహాలక్ష్మి శారీ సెంటర్ నిర్వాహకులు శ్రీరంగం కవిత, గోరెంట్ల శ్రీనివాస్, శ్రీరంగం ప్రసాద్, రత్నాకర్, పబ్బతి రాకేష్‌తో పాటు పలువురు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద నగదు పట్టివేత

*నాగార్జునసాగర్, అక్టోబర్ 19,ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద గురువారం ఎలక్షన్స్ నేప థ్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా చీరాలకు చెందిన వెంకట బుచ్చేశ్వం రావు అనే వ్యక్తి దగ్గర సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 1,50,000 లు క్యాష్ సీజ్ చేయడం జరిగిందని ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు.

# గోపాల్‌విశ్వరూప మహా పాదయాత్రకు మద్దతు

*చిట్యాలరూరల్,అక్టోబర్ 19, ప్రభాతవార్త*



వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర అలంపూర్ జోగు లాంబ దేవాలయం నుంచి చేపట్టిన విశ్వరూప మహా పాదయాత్ర హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా ఎంఆర్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా నాయకులు ఎరసాని గోపాల్ మాదిగ గురువారం మద్దతు తెలిపి మందకృష్ణతో కలిసి నడిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణతోనే మాదిగల జీవితాలు ఆధారపడి ఉన్నాయన్నారు. కేంద్రం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. వర్గీకరణ సాధన కోసం మాదిగలు రాజకీయ పార్టీల జెండాలు మోయకుండా స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు వర్గీకరణ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రమేష్‌రెడ్డి మృతికి సీపీఎం నాయకుల ఘన నివాళి

*చిట్యాలరూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుడు, సింగిల్విండో మాజీ డైరెక్టర్ సింగిరెడ్డి రమేష్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న ఆపార్టీ జిల్లా నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్ట నగేష్ ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి రమేష్‌రెడ్డి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి రంగారెడ్డి బాటలోనే ఆయన గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ గ్రామశాఖకార్యదర్శి, సింగిల్విండో డైరెక్టరు, కోఆప్షన్ సభ్యుడిగా ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు మెట్టు నర్సింహా, మెట్టు పరమేష్, మాజీ సర్పంచ్ నారగోని దుర్గయ్య, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, ఊడుగు సత్తయ్య, రుద్రారపు మురళి, రుద్రారపు లింగయ్య, మెట్టు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# మారుతున్న సమీకరణలు, భారీగా బిఆర్ఎస్‌లోకి చేరికలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

ఎన్నికల ప్రచారం జోరందుకుంటున్న వేళ రోజురోజుకు సమీకరణలు మారుతూ అంచనాలకు అందంతగా ఉత్కంఠ రేపుతుంది నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పోరు.ఒక వైపు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు మరోవైపు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు.గురువరాం పట్టణ కేంద్రానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లోకి చేరారు.పార్టీలో చేరినవారందరికీ ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలో ప్రతి ఒక్కరినీ కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కార్యక్రమాల గొప్పతనాన్ని వివరించి పార్టీ గెలుపుకు సహకరించాలని ఆయన కోరారు.పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం శ్రీనివాస్, రాము,శివకుమార్,సైదులు, అంశాల భాస్కర్, మేడిపల్లి సైదులు, వెంకన్న, భిక్షం, గడ్డం సత్తయ్య, శివరాం, చెన్నారపు ప్రసాద్, మేడిపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు దూదిమెట్ల శ్రీనివాస్, ప్రజ్ఞాపురం రామకృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరికలు

*చిట్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*



మండలంలోని ఎల్లికట్టే గ్రామానికి చెందిన బిజెపి కార్యదర్శి గడిదల కోటేష్, బిజెపి నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో పార్టీ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై వినూత్న రీతిలో నిరసన: సత్యనారాయణ

మునగాల, అక్టోబర్ 19, (ప్రభాతవార్త):

గురువారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారాచంద్రాబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గ్రామంలో శ్రీ కోదండరామస్వామి కళ్యాణ మండపంపై ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగం గా దుర్గామాత విగ్రహం వద్ద పౌరాణిక పాత్రలో ఉన్న మహిషాసురుడిని దుర్గామాత అవతారంలో ఉన్న మహిళ నేడు మహాచండీ అవతారంలో ఉన్న మహిళతో నరకాసురుని వధించిన విధంగా సన్నివేశాన్ని ఏర్పాటు చేసి వినూత్న రీతిలో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ నిరసన వ్యక్తం చేశారు. ముందుగా దుర్గామాత విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా చండీయాగాన్ని నిర్వ హించి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చి రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధిం





చాలని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి సత్యనారాయణ మాట్లాడుతూ మహిషాసురుడు రాక్షసుడు వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో పార్వతి దేవి దుర్గామాత అవతారం ఎత్తి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల అవతారాలు ఎత్తి రోజుకొక రాక్షసుడిని సంహ రించుకుంటూ తొమ్మిదో రోజున మహిషాసురుడిని సంహరించి వారి వల్ల కష్టాలు పడుతున్న వారి ఇబ్బందులను తొలగించిన విధంగా రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు బేశరతుగా వెనక్కి తీసుకొని విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్ చిలుకూరు మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, ప్రముఖ రంగస్థలం కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య, బారీ లక్ష్మయ్య, తోకల లక్ష్మయ్య, చెరుపల్లి శ్రీనివాస్, పంగా వెంకన్న, కొండ్రు గోపినాథ్, రమేస్, నరేష్, గోపి రమాదేవి, వెంకటకుమారి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలి

నడిగూడెం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త

కోదాడులో బిఆర్ఎస్ గెలుపుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని మరో సారి గులాబి జెండా ఎగుర వేయాలని కోదాడు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. స్థానికంగా గురువారం బూత్‌కమిటీలు, ముఖ్య నాయకులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడు నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేశారన్నారు. పెన్షన్‌లను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృంగా ప్రచారం చేయాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. అభివృద్ధిని ఆశీర్వదించాలని కోరారు. కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి



యాతాకుల జ్యోతి మధుబాబు, సింగిల్‌విండో ఛైర్మన్లు పుట్ట రమేష్‌గౌడ్, రాజేష్, సర్పంచు వెంకటనర్సయ్య, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురు చేరిక

అనంతగిరి (ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హడావుడి మొదలవడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత తొమ్మిదిన్నర సంవత్సరాలు కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచిన 6 గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, దేగబాబు, నాగేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దేగ కొండయ్య, దేగ అరుణ, ముత్తినేని కోటేశ్వరరావు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గద్దె రామారావు, పగిడి ఉపేందర్, కంటు వేణు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరిస్తా

కోదాడ రూరల్ (ప్రభాతవార్త:



పట్టనంలోని మున్సిపాలిటీ పక్కన గల ఖాళీ స్థలంలో డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ కార్మిక సంఘ నాయకులు షేక్. నయీమ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నయీమ్ దుకాణదారులు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. గత 60 సంవత్సరాల నుండి మండపం ఏరియా చుట్టూ చిన్న, చిన్న డబ్బా కోట్లు పెట్టుకొని ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తు న్నారని. పాలకవర్గాలు ఎన్ని మారిన వారి సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. మున్సిపాలిటీ, వక్ఫ్ బోర్డ్, కళ్యాణ మండపం వారితో సంప్రదించి మినీ షాపులు నిర్మించి ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ స్థలాల్లో ఉన్న దుకాణం దారులకు మినీ షాపులు నిర్మించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో వెంపటి మధు, రహీం భాయ్, మెట్రో నవాబు, నరహరి, గుండు రామా రావు, పాండు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కోదాడ రూరల్ (ప్రభాతవార్త:

కోదాడ పట్టణ పరిధిలోని మేళ్లచెరువు రోడ్డు పై ఓవర్ వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామానికి చెందిన చుక్కా వీరమ్మ(50) ఆమె భర్త చుక్కా వెంటేశ్వర్లు(55), కలిసి గుడిబండ గ్రామంలో తమ బంధువుల అంత్యక్రియలకు ద్విచక్ర వాహనంపై వెళ్లి అంత్యక్రియల అనంతరం తిరిగి అనుమంచిపల్లి వెల్లుటకు గానూ బయలుదేరి మార్గమధ్యలో పట్టణ పరిధిలోని మేళ్లచేరువు పై ఓవర్ బ్రిడ్జ్ దగ్గరకు అర్ధరాత్రి సమారు 12:30కి వచ్చే సరికి అదే సమయంలో వారికి వెనుకగా హైదరాబాద్ వెపు నుండి విజయవాడ వైపుకు వెలుగుతున్న గుర్తు తెలియని వాహనం అతి వేగంతో వెంకటేశ్వర్లు మోపెడ్‌కు ఢీ కొట్టగా వీరమ్మకు రెండు కాళ్ళకు, నడుములకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయింది. వెంకటేశ్వర్లు ఎడమ కాలికి, నుదుటికి గాయాలు అయ్యాయి. వెనుక మరొక బైక్ మీద వస్తున్న వారి బంధువులు హాస్పిటల్‌కు తరలించారు. మీతురాలి కుమారుడు చుక్కా గోపీచంద్ ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ సిఐ టి. రాము పర్యవేక్షణలో పట్టణ ఎస్ఐ బి. యాదవేందర్ రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


నడిగూడెం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏపిఎం రామలక్ష్మి, సిబ్బంది ప్రారంభించారు. రైతులు ఈకేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ వరిధాన్యం మద్దతు ధర క్వింటాల్‌కు 2203 రూపాయలు, సాధారణ రకం క్వింటాల్ కు 2183 రూపాయలకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ముందుగా తమ పేర్లను కేంద్రాలలో నమోదు చేసుకోవాలని ధాన్యంతో పాటు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు ఖాతా నంబర్ అందచేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణి

నడిగూడెం అక్టోబర్ 19 (ప్రభాతవార్త



మండలంలోని శ్రీరంగపురం గ్రామంలో గురువారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈపథకాన్ని ప్రవేశపెట్టింది.రేషన్ కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరు ఈకార్డులను ఉపయోగించుకోవాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. ఆసుపత్రులలో ఉచితంగా 5లక్షల వరకు వైద్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి ఎస్టీ ఎరుకల సంఘం అధ్యక్షునిగా కుంభం వీరబాబు ఏకగ్రీవ ఎన్నిక

మునగాల, అక్టోబర్ 19, (ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకల సంఘాన్ని తాడ్వాయి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో జరిగిన సమా వేశంలో అధ్యక్షునిగా కుంబం వీరబాబుని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్య క్షులుగా కుంబం శ్రీను, కుంభం మల్లయ్య ని కార్యవర్గ సభ్యులుగా 15 మందిని ఎన్నుకోవడం జరి గింది. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు కుంబం వీరబాబు మాట్లాడుతూ ఎరుకల కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మా కులానికి ప్రత్యేక నిదులు గాని గృహలక్ష్మీ పథకంగాని ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కుంబం వెంకన్న, కుంబం బోడయ్య, కుంబం లింగయ్య, వీరబాబు, అనీలు, నాగరాజు, ముత్తయ్య, ఉపేందర్, శ్రీను, శివ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.ఐదు లక్షల నగదు పట్టివేత

నకిరేకల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



నకిరేకల్ పోలీస్ వారు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తిప్పర్తిరోడ్డు,నకిరేకల్ నందు వాహన తనిఖీ చేయుచుండగా కేరళ రిజిస్ట్రేషన్ చెందిన ఒక కారు కెఎల్ 55యస్ 572ను ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద ఉన్న రూ.ఐదు లక్షల నగదు లభ్యమైంది. అట్టి డబ్బులకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోవడంతో డబ్బును జిల్లా నోడల్ ఆఫీసర్, నల్గొండకు అందజేశారు.

## దుర్గామాత ఉత్సవాల్లో బచ్చుపల్లి

నకిరేకల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో భగత్ సింగ్ యూవజన మండలి మరియు నోముల యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి సన్నిధిలో పూజాకార్యక్రమంలో పాల్గోని అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు. ఈ కార్య క్రమంలో నోముల ఎంపిటిసి మల్లమ్మ, రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్ల పరిశీలించిన కలెక్టర్

నకిరేకల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోవుంచుకొని నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డి.ఆర్.సిని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బంది కి పలు సలహాలను, సూచనలను అందజేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మండల తహాశీల్దార్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సిఐ రాజశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే కార్మికులకు భవిష్యత్

మోత్కూర్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బిఆర్ఎస్ పార్టీతోనే కార్మిక లోకానికి అద్భుతమైన భవిష్యత్ ఉందని మోత్కూర్ మున్సిపాలిటీ కార్మిక విభాగం అధ్యక్షుడు జంగ సతీష్ అన్నారు. గురువారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ.. సమైక్యాంధ్రలో కార్మికుల బతుకులు ఆగం అయ్యాయని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కార్మిక కర్షక వర్గానికి మంచి జరుగుతోందని అన్నారు. కార్మికులకు భీమా, ఇతర సంక్షేమ పథకాలు అందుతున్నాయని అనానరు. కార్మికులకు అతి త్వరలో అందరికీ లేబర్ కార్డులు అందజేసి అన్ని రకాలుగా అండగా ఉంటానని, ఈ రాష్ట్రంలో కార్మికుల కోసం అహర్నిశలూ శ్రమించే ఏకైక పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. డిసెంబర్‌లో మెజార్టీ స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది కేవలం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మాత్రమే అని అన్నారు. రైతు బంధు, రైతు భీమా, లెక్కలేనన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న, అమలు చేస్తున్న రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కన్నెబోయిన సతీశ్, నిమ్మల బిక్షం, నరేష్, శ్రీను, నరేష్, సురేష్, అశోక్, మత్స్యగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ గుండాల మండలం సారాజిపేట మాసానిపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గతంలో ఏ విధంగా ఓటు వేసి గెలిపించారో అదేవిధంగా మరొకసారి తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఆకాంక్షించారు. పార్టీలో చేరిన వారు దయ్యాల మురళి, కళ్లెం తిరుమలేష్, పుట్టల శేఖర్, దయ్యాల సుధాకర్, పాలగుడు యాదయ్య, పాలగుడు సర్వయ్య, ఎర్ర శ్రవణ్‌లతోపాటు కానంరగెస్ పార్టీ ముఖ్య



నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఖలీల్, మండల పార్టీ అధ్యక్షుడు గుండాల రచ్చ రాం నరసయ్య, మండల పార్టీ సెక్రటరీ జనరల్ ఆలేరు సంఘీ వేణుగోపాల్, ఎక్స్ ఎంపీపీ గుండాల జి.పాండర్ గౌడ్, ఎక్స్ జెడ్పిటిసి, వైస్ చైర్మన్ రవి గౌడ్, ఎక్స్ వైస్ ఎంపీపీ ఆలేరు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేటెంత రెడ్డిగా మారిన రేవంత్‌రెడ్డి

మోత్కూరు ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ కొరకు ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్నప్పుడు అసలు రేవంతు రెడ్డి ఎక్కడ ఉన్నాడు? ఆంధ్ర ప్రాంతానికి చెందిన సిపిఐ నారాయణ, సినీ నటుడు నారాయణ మూర్తి అయినా మట్లాడారు కానీ ఈ రేవంత్ రెడ్డి చంద్రబాబు సంకలచేరి ఒక్కమాట తెలంగాణ గురించి మాట్లడలేని ఆంధ్ర తొత్తు, తెలంగాణ సభలకు తుపాకీ పట్టుకొని తిరిగినోడు, తెలంగాణ ఉద్యమానికి అస్సలు సంబంధం లేనోడు వెళ్లి అమరవీరుల స్థూపం కాడ ప్రమాణం చేస్తా, విమానం చేస్తా అని డ్రామాలు చేస్తే అమరవీరుల ఆత్మలు గోశిస్తయ్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా సరే పైసలు సంపాదించాలని లక్ష్యం పెట్టుకున్నోడు, పైసలే పరమావధిగా పెట్టుకున్నోడు అతను ప్రజలకు న్యాయం చేయలేడని, యాభై కోట్లు పెట్టి పీసీసీ కొన్నోడు ఒక సీట్లు అమ్ముకొనే వెయ్యి కోట్లు



సంపాదించిండు అంటే రేపటినాడు పొరపాటున అధికారం చేపడితే రాష్ట్ర పరిస్థితి ఊహకు అందని భయానక స్థితిలోకి నెట్టబడుతుంది అని ప్రజలు గమనించాలని అన్నారు. ఉద్యమ సమయంలో రైఫిల్ రెడ్డిగా ఆర్‌టీఐ చట్టాన్ని అడ్డం పెట్టుకొని సంపాదించినప్పుడు బ్లాక్ మెయిల్ రెడ్డిగా, కొడంగల్ అమాయకుల భూములు ఆక్రమించినప్పుడు కబ్జా రెడ్డిగా, ఇప్పుడు ఎలక్షన్ సమయంలో రేటెంత రెడ్డిగా పేరొందిన రేవంతు రెడ్డి తెలంగాణకు గతంలో ఏం చేయలేదు భవిష్యత్తులో కూడా ఏదైనా చేద్దామనే ఆలోచన కూడా రానోడు కాబట్టి తెలంగాణ ప్రజలు అప్రమత్తతో ఉండి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెట్టిన కెసిఆర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు.

## చండూరులో 1లక్ష,20వేలు స్వాధీనం

చండూరు,19అక్టోబర్, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా చండూరు మండలం బంగారి గడ్డ గ్రామంలో ఎటువంటి ఆధారం లేకుండా కారులో తీసుకువెళుతున్న 1లక్ష 20వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్ తెలిపారు. మండలం లో ఎఫ్ఎస్‌టి ,4టీం తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ,ఈ నేపథ్యంలో గురువారం లక్ష20వేల నగదు పట్టుబడ్డట్టు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐతోపాటు చండూరు పోలీసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల జోరు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అభ్యర్థి మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు బిఆర్ఎస్ సహ వివిధ పార్టీలనుండి రాజీనామాలు చేసి ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు.గురువారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంతంగి జానయ్య గౌడ సంఘం చైర్మన్, విద్యాకమిటి చైర్మన్ ఉగ్గేపల్లి సైదులు, వంగాల గిరిశ్, డెంకని సైదులు, బిజెపి సీనియర్ నాయకులు పంజాల ధనుంజయ గౌడ్, సాగర్ల యాదయ్య, రమనగోగుల రంగనాథ్, తోట్ల మల్లేష్, ఒరుగంటి సురేశ్, సూదగాని యాదగిరి తదితరులకు వేముల వీరేశం కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూకల శంకర్, నాయకులు గడ్డం పశుపతి,పల్లగొర్ల లింగయ్య, యువనాయకులు కొరివి శివరాం, బొబ్బలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుమర్తి లింగన్నను ఆశీర్వదించండి

రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

కట్టంగూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వచ్చే 40 రోజులు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు క్రీయాశీలకంగా పనిచేయాలని రాజ్యసభ సభ్యులు,నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బడుగుల లింగయ్యయాదవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం కట్టంగూర్‌లో జరిగిన రోడ్‌షోలో ప్రజలను ఉద్దేశించి ఎంపి బడుగుల మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరిచే బాధ్యత బూత్ లెవల్ కార్యకర్తలదే అన్నారు. పార్టీ మేనిపేస్టో గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలకు ఓటర్ జాబితాపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ లెవల్ కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగన్నను ఆశీర్వదించండి, అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి అని బడుగుల పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేద్దాం, మన తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పాలన కొనసాగిద్దాం అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగివుండాలి

డిండి,అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగివుండాలని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, డిండి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్నలు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం డిండి మండల కేంద్రం లోని దర్గాబజార్ కాలనీలోని దుర్గామాత ఉత్సవాల్లో వారి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మేకల శివ, మేకల భాను ప్రసాద్, మేకల అశ్విని, కాలనీవాసులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేసిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి

### రూ. 2.50లక్షల సొంత నిధులతో గుడి నిర్మాణం చేసిన పాశం రామ్‌రెడ్డి

*తిప్పర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*

తిప్పర్తి మండల కేంద్రంలోని కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం భక్తులు భక్తి శ్రద్ధల నడుమ నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ, గుండెబోయిన రామ చంద్రు, గుండెబోయిన నాగరాజుల చేతులు మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా డప్పు వాయిద్యాలతో కుంకుమ కలశం ర్యాలీగా వెళ్ళి రామాలయంలో ప్రదక్షిణలు చేసి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా బలి కార్యక్రమం కనసాగడం లేదని అమ్మవారి గుడి కట్టించాలని అమ్మవారి పూనకం ద్వారా తెలియజేయడంతో అక్కడ ఉన్నవారు జెడ్పిటిసి రామ్‌రెడ్డికి సమాచారం తెలియజేయడంతో వెంటనే గుడికి నిర్మాణానికి తన సొంత రూపాయలతో నిర్మిస్తానని హామీ ఇచ్చి నిర్మాణం పూర్తి చేయించారు. ఈ



సందర్భంగా జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి గ్రామ ప్రజలకు కోటమైసమ్మ తల్లి ఎంతో మహిమగల తల్లి అని అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో గుండెబోయిన భిక్షం, నూకలచిన్న సైదులు, బైరు రమణ, బొల్లేపల్లి సైదులు, బొల్లేపల్లి యుగేందర్, గుండెబోయిన శ్రీను, నూకల నగేష్, నూకల వెంకన్న, చెరువు చైర్మన్ సోమ బోయిన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాశం గోపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన గుర్రంపోడ్ మండల బిజెపి కార్యకర్తలు

*గుర్రంపోడ్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*

ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరిన పాశం గోపాల్‌రెడ్డి గురువారం సాయంత్రం సమయంలో గుర్రంపోడ్ మండల కేంద్ర మునకు చేరుకున్నారు. ఈ సమయంలో మండల పరిధిలో గల పలు గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు అక్కడికి చేరుకొని బైక్ ర్యాలీతో నినా దాలు తెలుపుతూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనంతరం పిట్టలగూడెం గ్రామానికి వెళ్ళి దుర్గామాతను దర్శించుకున్నారు. అక్కడి నుండి కొప్పోలు గ్రామంలో బైక్ర్యాలీతో తిరిగి గ్రామంలోని దుర్గామాత దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలు అభివృద్ధి కొరకై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇంత వరకు బిజెపి పార్టీ అనేది మండలంలో లేదని అపోహ ఉంది అపోహ లేకుండా బిజెపి పార్టీకి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అందరికి తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి



చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాశం గోపాల రెడ్డి, యువనాయకులు మామిడి వినోద్, మేకల నాగిరెడ్డి, మల్లోజు నాగార్జున చారి, వెంకటాపురం శ్రీను, మేకల వెంకన్న ముదిరాజ్, రవీందర్‌రెడ్డి, తుటపల్లి రామకృష్ణ, జల్లా కిరణ్, పృధ్వీరాజ్, గణేష్, తేలుకుంట్ల రవి, బొడ్డుపల్లి సత్యనారాయణ, పన్నాల నవీన్, పోలేపల్లి ప్రశాంత్, బొమ్ము రోహిత్, చేగోని గణేష్,వాటం గిరి తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టాలి

### కట్టంగూర్ రోడ్‌షోలో ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోను బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమా పథకాలు ద్వారా జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన కట్టంగూర్ మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైన వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని ప్రజలు మూడో సారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరా రు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మేనిఫెస్టో ప్రతిపక్షాలకు షాకిచ్చిందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని



పిలుపునిచ్చారు. నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టి కృషితో మూడవ సారి విజయం సాధించ బోతున్నామని ఎమ్మెల్యే చిరుమర్తి ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి పూర్తిగా సహకరించి ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా కట్టంగూర్ ఓటర్లను అభ్యర్థించారు. మూడవ సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారం లోకి రావడానికి, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి ముందుకు కదులు దామని పార్టీ శ్రేణులకు చిరుమర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు, నకిరేకల్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పొలుగు నాగార్జున, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషా, బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాజుల బుచ్చమ్మ, మండల నాయకులు బీరెల్లి ప్రసాద్, పెద్ది బాలనర్సింహగౌడ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బూత్‌లెవల్ అధికారులకు అవగాహన

*కట్టంగూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మండలంలోని అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్,అంగన్వాడీ టీచర్స్ లకు వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బూత్ లెవల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దొంకెన స్వప్న, ఎంపిడిఓ పొరెడ్డి సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, స్వీప్ నోడల్ ఆఫీసర్ మోహనరెడ్డి, డిటి సుకన్య,ఎపిఎం చౌగోని వినోద, ఎపిఎం కడియం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.





## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*గుర్రంపోడ్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల కోయగురునిబాయిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్‌డిఏ పిడి కాళిందిని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల ఐకెపి ఎపిఎం పద్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రాజేశ్వరి, శేఖర్, పద్మ, వివోఏలు శంకర్, పుష్ప, ధనమ్మ, శాంతి, సమ భావన సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*నల్లగొండ : ప్రభాతవార్త*





నల్లగొండ పట్టణంలోని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు సూరెడ్డి సరస్వతి, కౌన్సిలర్ బుర్రి రజిత, జూలకంటి ధనలక్ష్మి, కేశాని కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, స్వరాజ్యలక్ష్మి, జిల్లా లింగమ్మ, తులసి, లింగమ్మ, దీప్తి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా బొడ్డుపల్లి జానకమ్మ

*కట్టంగూర్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*

జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా కట్టం గూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు పల్లి సైదులు సతీమణి బొడ్డుపల్లి జానకమ్మను నియమిస్తూ జిల్లా మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం బొడ్డుపల్లి జానకమ్మకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జానకమ్మ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో,జిల్లాలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయనున్నట్లు చెప్పారు.ఈసందర్భంగా తన నియామకానికి కృషి చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గోపగాని మాధవిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**చిట్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం, బొంతల చంద్రారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోని రైతు ధాన్యాన్ని గురువారం నాడు సిపిఎం, రైతు సంఘం ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికి రూ. 2800మద్దతు ధర క్వింటాలుకు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పత్తిపంటకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రూ. 15వేల మద్దతు ధర ఇచ్చి సహకరించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని గోనెసంచుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆవరణలో 40మంది రైతులకు పైగా వడ్ల రాశులు పోశారని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నరసింహ, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, వడ్డేపల్లి ఎల్లయ్య, కురుపటి లింగయ్య, వెంకన్న, సత్తిరెడ్డి, యాదమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్యవి బెదిరింపు రాజకీయాలు కావు



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
గత రెండు పర్యాయాలుగా నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రజలకు సేవలందిస్తున్న చిరుమర్తి లింగయ్య ఎన్నడూ కూడా బెదిరింపు రాజకీయాలకు పాల్పడలేదని, అన్ని వర్గాల ప్రజలకు ఉచిత రీతిన సహాయ సహకారాలను అందిచారు అది కూడా పార్టీలకతీతంగా అని బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి అన్నారు.బుధవారం ముఖ్యకార్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్య నియోజకవర్గ అభివృద్ధిని మాత్రమే కాంక్షించారని, ఆయన ఏనాడు ఇప్పటివరకు ఎటువంటి అవినీతి మచ్చ లేని పాలనను అందించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారని ఆయన అన్నారు.ఇప్పటివరకు ఎక్కడా కూడా వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి శాంతియుతంగా అందరూ మసలుకునేలా చూశారని ఆయన అన్నారు.ఎవరినైనా తన చిరుదరహాసంతో పలకరించి ప్రేమగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు కానీ కక్షపూరిత చర్యలకు పాల్పడలేదని, ఎవరో ఒకరిద్దరు పార్టీని వీడినంతమాత్రాన వచ్చే నష్టం లేదని ఆయన అన్నారు.పూర్తి నియోజకవర్గంలో కూడా ఆర్యవైశ్యులకు ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి వ్యాపారాలను చేసుకునే విధంగా ప్రశాంత వాతావరణం ఏర్పరిచారని గుర్తుచేశారు.వచ్చే ఐదు సంవత్సరాలు కూడా వ్యాపార వర్గానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మళ్ళీ ఆయనను గెలిపించుకునే బాధ్యత మనందరిదని ఆయన పిలుపునిచ్చారు.

# సొంతగూటికి చేరిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్



**చిట్యాలరూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త**
మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ తిరిగి సొంత గూటికి చేరారు. ఆయన ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరగా తిరిగి బుధవారం రాత్రి ఆగ్రామంలోని ప్రశాంత్ నివాసానికి వెళ్లిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తోనే సుపరిపాలన సాధ్యమని, అందుకే మరోసారి బీఆర్ఎస్ ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. పార్టీ గెలుపుకోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, ఎంపీటీసీ గొలనుకొండ దశరథ, ఉయ్యాల కృష్ణయ్య గౌడ్, ఉస్కిళ్ల నాగరాజు, మండలి శ్రీను, సోమనబోయిన సంజీవ, కొండ శ్రీను, కొండ మల్లేష్, గొలనుకొండ భాస్కర్, ఒరుగంటి శంకర్, శవగోని మురళీ పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలను ఇంటింటికి చేరవేయాలి

## బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- ఎమ్మెల్యే



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో గెలిచి మూడోసారి ముఖ్యమంత్రి అయిన తరువాత మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని, ఆయన అడుగుజాడల్లో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని దోకూరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి పార్టీ కండువాలను కప్పి ఆయన ఆహ్వానించారు.అదేవిధంగా గురువారం ఆయన హామీలకు ఆకర్షితులై వివిధ పార్టీలు మరియు కులాలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి,దుబ్బాక శ్రీధర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# మహాచండీ దేవిగా అమ్మవారి దర్శనం



**చిట్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో గురువారం నూట ఎనిమిది చీరలతో అమ్మవారిని అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు శ్రీ మహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, శీలా అనిత, పందిరి గీత, పోకల విజయ, కుమ్మర దేవి, మంజుల, కవిత, సౌమ్య, కృష్ణవేణి, హేమలత, బొక్క మంజూల, వల్లాల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా హస్తంకి పెరుగుతున్న ఆదరణ

**కేతేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన 150 బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ వంగూరి రాము, వడ్డెబోయిన జానకినారాయణ, వంగూరి జానయ్య, పాశం సోమిరెడ్డి, చాపల బిక్షంరెడ్డి (ఉపసర్పంచ్) మాతంగి అనిత (దివ్యాంగుల కమిటి చైర్మన్) వంగూరి వెంకన్న (అడ్వకేట్), మధు, వంగూరి కృష్ణ, పెండ్యాల సుధాకర్‌రావు వార్డు సభ్యులు చౌగోని గణేష్ (9వ వార్డు), బొడ్డుపల్లి ఉపేందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**చిట్యాలరూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు పరమేష్ అధ్యక్షతన బుధవారం రాత్రి గ్రామశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపిన పాలక పక్షాలకు నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,డబల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితబంధు పథకం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు నర్సింహా, ఊడుగు సత్తయ్య, బాతరాజు ఇస్తారి, బాలు, మురళి, వెంకన్న, బలరాం, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గెలుపు ఖాతా నల్లగొండ నుండే ఓపెన్ చేస్తాం

## పరంగి రాము ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి

## పిల్లి రామరాజు యాదవ్ అసెంబ్లీ అభ్యర్థి

నల్లగొండ, ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి యమాయమీలు పోటీ చేయబోతున్నారని నల్లగొండ నియోజకవర్గం నుంచి మా పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ అని ఆయన గెలుస్తాడనే దురుద్దేశంతో అనేక రకాలుగా కుట్రలు పన్ని కొంతమంది వేరే పార్టీ నాయకులతో కలిసి రెండు రోజుల క్రితం ప్రెస్‌మీట్ పెట్టి రామరాజు పేరు ప్రతిష్టలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన మృత్యుంజయను రాష్ట్ర కమిటీ నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న వారికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి ఏలాంటి సంబంధం లేదన్నారు. కొన్ని పార్టీలే ఇలాంటి కుట్రలకు తెరలేపుతున్నా విషయాన్ని సమాజం, మీడియా మిత్రులు గమనించవలసిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బీఫాం మా పార్టీ నుండి పిల్లి రామరాజు యాదవ్‌కి ఇచ్చామని వంద శాతం రాష్ట్రంలో ఖాతా కూడా ఇక్కడి నుండే ఓపెన్ అవుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హంగు ఏర్పడబోతుందని ప్రభుత్వ ఏర్పాటు నిర్ణయించేది మేమేనని అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న అధికార పార్టీ నాయకులు నా ఎదుగుదలను తట్టుకోలేక కుట్రపూరితంగా నల్లగొండలో నాపై ప్రెస్‌మీట్ పెట్టించారని వారన్నారు. మొన్న ప్రెస్‌మీట్ పెట్టిన మృత్యుంజయ కనీసం రాష్ట్ర కార్యవర్గాన్ని




సంప్రదించకుండా కొన్ని ప్రలోభాలకు తలొగ్గి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని నియోజకవర్గ ప్రజలు ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇంకా అనేక కుట్రలు కుతంత్రాలు జరిగే అవకాశం ఉందని వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని వారన్నారు. భూపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి నల్లగొండలో కొనుగోలు రాజకీయాలకు తెరలేపినారని బుద్దిజీవులు వారిద్దరికి తగిన బుద్ది చెప్పాలని అన్నారు. నల్లగొండ నియోజకవర్గ రాజకీయాలను మొత్తం డబ్బు చుట్టే తిప్పుతున్నారని వారిది ప్రజా సేవ కాదని డబ్బు రాజకీయాలని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 70 ఏళ్ల నల్గొండ రాజకీయ ముఖచిత్ర మార్పు కోసం ఒక బహుజన బిడ్డగా నన్ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జలీల్, యువజన నాయకులు సోములు, ఏసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు : ఎస్పీ రాహుల్ హెగ్డే



సూర్యాపేట క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నాం అని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను ఈ నెల 21 నుండి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి అయిన జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31వ వరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయని గురువారం ఆయన తెలిపారు. ఈ నెల 21న జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మృతి పరేడ్ పోలీస్ ఫ్లాగ్‌డే కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఫిజియోథెరపీ సెంటర్‌ను డిప్యూటి డిఎంహెచ్‌వో తనిఖీ



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్లను గురువారం డిపూ ్యటి డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆనంద్ ఫిజియోథెరపీ సెంటర్, ఆర్‌కె ఫిజియోథెరపీ సెంటర్‌ను సందర్శించి వారి యొక్క డిగ్రీ అర్హత సర్టిఫికెట్, జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి కారా ్యల యంలో నమోదైన కాపీలను, పారామెడికల్ బోర్డు సర్టిఫికెట్లను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ సెంటర్ రిజిస్ట్రేషన్ ఎవరి పేరు మీదనైతే నమోదై ఉంటుందో వారు మా త్రమే సెంటర్‌ను నడిపించాలన్నారు. అలా నడిపించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ అసిసె ంట్ ముకా ్క శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

# మిరప తోటలను పరిశీలించిన కేవికే శాస్త్రవేత్తలు



**మోతె, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మండలంలోని సర్వారం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మిరపతోటలో ఆశించే చీడపీడల నివారణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించినట్లు కేవికే శాస్త్రవేత్త సిహెచ్ నరేస్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మిరపలో తామర పురుగులు, నల్లి, తెల్లదోమ అశిస్తుందని వాటి నివారణకు రైతులు ఎకరానికి 50 నుండి 100 జిగురు అట్టలు అమర్చుకోవాలని తెలిపారు. వేపనూనె 10,000 పి.పియం 3 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వీటిని పిచికారి చేసినచో తల్లిపురుగులు గుడ్లు పెట్టకుండా నివారిస్తుందని, అలాగే సోలార్ దీపపు ఎరను అమర్చుకున్నట్లైతే అన్ని రకాల రసం పీల్చే పురుగులు, రెక్కల పురుగులు ఆ వెలుతురుకు ఆకర్షింపబడి చనిపోతాయని, తదుపరి వాటి నివారణకు జీవనియంత్రణ శిలీంద్రాలైన బవేరియా బాసియానా, వర్టిసీలియమ్ లెకాని 5 మి.లీ లీటరు నీటిలో వేప నూనెతో కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా పురుగు ఉధృతిని కొంత వరకు తగ్గించుకోవచ్చన్నారు. రైతులందరూ సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వలన ఇందులో ఆశించే పురుగుల నుండి నివారించుకోవచ్చని, వేరు కుళ్లు లేదా ఎండు తెగులు సమస్య నివారణకి ట్రైకోడెర్మా+ సుడోమోనాస్ 10 మి.లీ లేదా ఉధృతి ఎక్కువగా ఉంటే రసాయన మందులు అయినా మెటలాక్సిన్+ మ్యాంగోజెప్ మందును ఒక లీడర్ నీటికి 2 మిలి చొప్పున లీడర్ నీటితో కలిపి చెట్టు పాదుల్లో 100 మి.లి చొప్పున పోయాలి. రైతులందరూ కేవలం రసాయన ఎరువులు మీదే ఆదారపడకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చాన్నారు. అనంతరం కేవీకే మృతిక శాస్త్రవేత్త ఏ కిరణ్ మాట్లాడుతూ మిర్చిలో జీవన ఎరువుల ప్రాముఖ్యత, ఎరువులు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాములు, వెంకటచారి, యల్లయ్య, మల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయం




**మోటకొండూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** రానున్న శాసనసభ ఎన్నికల్లో ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ప్రజల ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో చరిత్ర తిరగరాయడం ఖాయమని మోటకొండూర్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొట్ల ప్రశాంత్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పనితీరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా ఒక సైనికుల్లా పనిచేసి ఆలేరులో జరిగిన అభివృద్ధిని కేసిఆర్ సంక్షేమ పథకాలను ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వివరించాలని కోరారు. సంక్షేమ అభివృద్ధిని చూసే ప్రజలు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజల ఆశీస్సులతో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ గెలుపు ఖాయమన్నారు.

# ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి : కలెక్టర్





**యాదాద్రి, ప్రభాతవార్త:** ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే టీముల అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియా సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసిఎంసి తదితర టీముల అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ప్రతి విషయాన్ని నిశితంగా గమనిస్తుందని, జిపిఎస్ పద్ధతి ద్వారా నోడల్ టీములపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీపై పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టులు, జిల్లా సరిహద్దులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కంట్రోల్ రూముకు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలని, ఫిర్యాదులపై 90 నిమిషాల లోపు సంబంధిత ప్రాంతానికి చేరుకొని చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని, టీములు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులలో భాగంగా పట్టుబడిన నగదును సీజ్ చేసి జిల్లా కోశాధికారి కార్యాలయానికి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన బృందాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని, రిజర్వులో ఉన్న అధికారులు కూడా నిబంధనల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, వారు కూడా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాతంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఎంసీసీ నోడల్ అధికారి సునంద, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, వివిధ టీముల అధికారులు పాల్గొన్నారు.

# హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం : జానారెడ్డి



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడలో పూర్తిగా విఫలమైందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని లక్ష్మీనర్సింహా గార్డెన్స్ లో చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెడుతూ ఇచ్చిన హామీలైన డబుల్‌బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి దళితులకు మూడెకరాల భూ పంపిణీ అమలుపరచడంలో విఫలం చెందాడని ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అటవీహక్కుల చటటం, ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. డ్వాక్రా సంఘాలు, వడ్డీలేని రుణాలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విధానాల ద్వారానే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీంలను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు 15వేలు ఎకరానికి, నిరుపేదలకు 12వేలు సంవత్సరానికి, పేద మహిళలకు 2500, అదే విధంగా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు రైతులకు 2 లక్షల రూపాయల మేర రుణమాఫీ, మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏంచేసిందని పదే పదే బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని సాగర్ డ్యాం కట్టింది, ఎత్తిపోతల పథకాలు పెట్టింది, రోడ్లు, సాగు, తాగు నీరందించామని అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లు కట్టించిందే కాంగ్రెస్ రపభుత్వ మన్నారు. అంతకు ముందు హాలియా



సాయిమందిరం నుంచి లక్ష్మీనర్సింహాగార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో కుందూరు జైవీర్‌రెడ్డికి క్రేన్ సహాయంతో గజమాలను మెడలో వేశారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, రావుల చినబిక్షం, గాలి రవికుమార్, శంకర్‌నాయక్, గౌని రాజారమేష్‌యాదవ్, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, పొదిల కృష్ణ, రిక్కల సుధాకర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, అంకతి సత్యం, వల్లపురెడ్డి, భాస్కర్‌నాయక్, కుందూరు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష

బీఆర్ఎస్ గెలుపుకు గ్రామస్థాయి నుండి

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం

మంచి పనులు ఎన్నో చేశాం ఆశీర్వదించండి

కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్



అనంతగిరి, ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్వీఎస్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో మన అనుభవంలో ఉందని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటున్నారని అన్నారు. రైతు సంక్షేమమే సిఎం కేసీఆర్ ధ్యేయం అని అన్నారు. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, గతంలో రూ.200లు ఉన్న పెన్షన్‌ను స్వరాష్ట్రంలో 2016 చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని ఆయన అన్నారు. గత పాలకులకు ఇలాంటి పథకాలు అమలు చేయాలనే సోయి కూడా లేదని అన్నారు. ఎలక్షన్ రాగానే సంక్రాంతికి గంగిరెద్దు వాళ్ళు వచ్చినట్టు మళ్లీ కాంగ్రెస్ వాళ్ళు వస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని ఆయన తెలిపారు. ప్రజల మనస్సులో కేసీఆర్ ఉన్నారని అన్నారు. అభివృద్ధి చేసాం ఆశీర్వదించండని, ప్రజలందరికి వివరించాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, మండల బీఆర్ఎస్ నాయకులు ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వరరావు, జున్నంగడ్డ శ్రీనివాస్, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వరరావు, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, అఫ్జల్, చింతలకుంట్ల రారెడ్డి, మండల ప్రధాన కారదర్శి మాగి యాకోబు, కొల్లు సుబ్బారావు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షుడు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సైదిరెడ్డి నియంత పోకడలు నచ్చకే పార్టీని వీడుతున్నాం



- రాజీనామా చేసిన మార్కెట్ కమిటి చైర్మన్
- మాజీ మున్సిపల్ చైర్మన్, మండలపార్టీ అధ్యక్షులు, నాయకులు
- ఉత్సవ విగ్రహాలుగా ఉండలేకే రాజీనామా

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి నియంతృత్వ పోకడలు నచ్చకనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని మార్కెట్ కమిటి చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటి చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో సిఎం కేసిఆర్ పిలుపు మేరకు మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన స్థానిక ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఎమ్మెల్యే సైదిరెడ్డి సరైన విలువ ఇవ్వడం లేదని విమర్శించారు. ముఖ్యంగా వేపలసింగారంలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. స్వపక్షంలోనే విపక్షంలా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం లేని చోట ఎలా కొనసాగాలి అన్నారు. ఏ పదవి లేకుండా 2018 ఎన్నికలకు ముందు ఏ పదవి లేకుండా వచ్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి అప్పటి మున్సిపల్ చైర్మన్‌గా తాను వెన్నంటి ఉంటూ ఆయన ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. త్వరలో ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో చర్చించి తమ రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. పార్టీ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షుడు, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి వేపలసింగారం గ్రామశాఖ అధ్యక్షుడు గోపిరెడ్డి వెంకటరెడ్డి, కౌన్సిలర్ దొంతగాని పద్మ, మలిదశ ఉద్యమకారులు కడియాల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ రవినాయక్, వేపలసింగారం ఉప సర్పంచ్ కర్నె సావిత్రి వీరారెడ్డి, వార్డు సభ్యులు కుందూరు శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె.బాబు, పోలగాని నాగరాజు, కడవెండి విజయలక్ష్మి, పెద్దారపు హుస్సేనమ్మ, రెడపంగు సైదమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు నందిగామ వెంకటేశ్వర్లు, మాసిరెడ్డి వెంకటరెడ్డి, మేళ్లచెరువు దేవస్థానం మాజీ చైర్మన్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ డబ్బు

మునుగోడు అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలో రూ. 1లక్ష 74 వేలు పట్టుబడ్డాయి. ఎస్ఐ సిహెచ్. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండకు చెందిన తిరుమల లింగస్వామి నెంబర్ ఏపి 09 సిఎస్ 7999 కారులో మునుగోడు నుండి నల్లగొండకు వెళుతుండగా గూడపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద తనిఖీ నిర్వహించగా పట్టుబడ్డారని సరైన ఆధారాలు చూపనందున కారును, డబ్బును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ, కానిస్టేబుల్ రమణారెడ్డి ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 19 : కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గురువారం పలువురు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి సమక్షంలో హాలియా లక్ష్మీనర్సింహా గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలను కప్పి వారిని స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల రైతు సమన్వయ సమతి అధ్యక్షులు రావుల చినబిక్షం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కేతావత్ చంద్రకళకిరణ్‌కుమార్, కామెర్ల శేఖర్, కూరాకుల లింగమ్మ, గోనే నరేందర్‌రావు, కట్టా సత్యనారాయణరెడ్డి, హాలియా పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, మాజీ ఎంపీటీసీ మాకమళ్ల జంగయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షులు చల్లా మట్టారెడ్డి, నాయకులు బొడ్డుపల్లి పద్మ వెంకటయ్య, కటకం జయమ్మ, షేక్ గౌస్, గోపిశెట్టి సైదులు,రామలింగయ్య, బొడ్డుపల్లి పద్మ, కోటపాటి మధు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 19 ప్రభాతవార్త**



వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల భద్రత, వాటిని వివిధ పోలింగ్ స్టేషన్‌లకు తరలించేందుకు అనువుగా రిసెప్షన్ కేంద్రం పంపిణీ కేంద్రగా ఏర్పాటు చేసేందుకు అనువైన భవనాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో మిర్యాలగూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు కలెక్టర్ స్వయంగా కళాశాల భవనాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు గదులు చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లు, బారికెట్లు ఏర్పాటుపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాసంస్థల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న రోజుల్లో ముందస్తుగా సెలవులు ప్రకటించాలని అయా యా జ మా న్యాలకు తెలియ జేయాలని తెలి పారు. అదనపు ఈ వీఎంలు భద్ర పరి చేం దుకు స్ట్రాంగ్ రూ మ్‌లు, హాలు ఏర్పాటు చేసు కోవా లని, పో లీ స్‌శాఖ పటిష్టమైన భద్రత ఏ ర్పా ట్లు చేయా లని కలెక్టర్ అద ేశిం చారు. స్ట్రాంగ్ రూములకు కలర్ వేయాలని, పోలింగ్ స్టేషన్ వారీగా నెంబర్లు వేసి అయా పరిధిలోని ఈవీఎంలను భద్రపర్చాలన్నారు. ఎన్నిల నిర్వహణ కోసం అయా భవనాలను తా త్కాలికంగా మార్పులు మరమ్మతులు చేపట్టినట్లయితే తిరిగి ఎన్నికలు ముగిసిన తర్వాత యాదావిధిగా సరి చేసి అప్పగించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సువిధ, సి.విజిల్ సహాయ వ్యయ పరిశీలన, అకౌంటింగ్ టీమ్, వివిటిమ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు పాటించాల్సి న నిబంధనలపై అధికారులకు తగు సూచనలు చేశారు. అయన వెంట మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య, డిఎస్‌పి వెంకటగిరి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, తహశీల్దార్ హరిబాబు, పంచాయతీరాజ్ ఈఈ మాధవి, సిఐలు రాఘవేందర్, నర్సి ంహ్మారావు, రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ నర్సి ంహు, అర్ఐలు సత్యనారాయణ, శ్యామ్‌లున్నారు.




## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

**రామన్నపేట, అక్టోబరు19 ప్రభాతవార్త**



తాము పొందుతున్న శిక్షణలో నైపుణ్యాన్ని సాధించి మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ తెలిపారు. మండల కేంద్రంలోని హంస ఫౌండేషన్ సంస్థలో శిక్షణ పొందిన సూరారం గ్రామానికి చెందిన కందుల లక్ష్మి, పల్లివాడ గ్రామానికి చెందిన దండిగ శోభలకు గురువారం ఆయన తనవంతు సహాయంగా ఉచితంగా కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా చాంద్ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఆర్థికసహాయం అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. మహిళలు హంసఫౌండేషన్‌ను వినియోగించుకుని తమనైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ, దండిగ నరసింహ, మణి, హేమంత , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ. భార్య మృతి, భర్తకు గాయాలు

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందగా, భర్త తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి నారాబోయిన దొర్నెస్, లూర్ధమ్మ(60) దంపతులు స్కూటీపై మిర్యాలగూడకు వెళ్తుండగా కొత్తగూడెం గ్రామ సమీపంలో వేగంగా వస్తున్న లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో మృతురాలు లారీ కిందపడి తలచిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది. దొర్నెస్ మరో ప్రక్కకు పడిపోవడంతో గాయాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం


**మాడ్గులపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండల పరిధిలోని అభివృద్ధి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుని వెళ్లాలని ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు అన్నారు. గురు వారం మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. తెలంగాణ అసెంబ్లీ ఎని ్నకల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం నిర్ణయం మేరకు పని చేయాలి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంకా ఎవరిని ప్రకటించలేదని, నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురి కావద్దని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదనే విషయాన్ని అధిష్టానం గుర్తించాలని కోరారు. త్వరితగతిన అభ్యర్థి పేరు ప్రకటించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. అధిష్టానం మేరకు పొత్తుల నేపధ్యంలో కమ్యూనిస్ట్ ప్రతినిధి పార్టీ ప్రతినిధిగా ఎవరిని ప్రకటించినా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్‌ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, మాలి కాంతారెడ్డి,సురేందర్‌రెడ్డి, మెరుగు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇంజమూరి లలిత, శ్రీను, ఎంఎ సలీం, కంచగంట్ల లింగయ్యయాదవ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బి-ఫారం అందుకున్నఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతులమీదుగా మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు బి-ఫారం అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఅర్‌ను మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ సారి 50 వేల మెజార్టీతో విజయవం సాధిస్తానని, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు.. ప్రజలు తనకు అండగా ఉంటూ హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తారని అశాభావం వ్యక్తం చేశారు.



## విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 19 ప్రభాతవార్త**



రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బిఅర్ఎస్ శ్రేణులు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్‌లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్లలో మిర్యాలగూడ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ది చెందిందన్నారు. 48 వార్డులోని సిసి రోడ్లు సౌకర్యవంతంగా ఉన్నాయని, ఇంటొంటికి మిషన్ భగీరథ మంచినీటి నల్లాలు, ప్రధాన కూడలల్లో రోడ్ల వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. అభివృద్ది సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి ప్రచారం చేసి మూడో సారి గెలుపు సాధించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మిర్యాలగూడ రూరల్,, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



తెలంగాణలో ప్రత్యేక సంప్రదాయం బతుకమ్మ అని, మహిళలంతా బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములు కావాలని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను అమె ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత బతుకమ్మ ద్వారా వెలికితీయబడుతుందన్నారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలను అలంకరించిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీనా కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ, రాయపూడి భవాని, సందీపారెడ్డి, రమాదేవి, పద్మావతి, సంధ్య, కళాశాల అధ్యాపకులు వాణి, పార్వతి, భారతి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కంకణ బద్దులై ఉండాలి

## నియోజకవర్గ ఇంచార్జి నాతాల రామిరెడ్డి



పెన్‌పహాడ్, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): టీడీపీ పార్టీ బలోపేతం కొరకు కార్యకర్తల కంకణబద్దులై ఉండాలని పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి నాతాల రామిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్‌లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుండి బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపినది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా తాను బరిలో ఉంటానని అత్యధిక మెజార్టీతో గెలుపొందించేందుకు ప్రతి గ్రామశాఖ అధ్యక్షులు సైనికునిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే రోజులు పోయినవని తెలిపారు. సింగారెడ్డిపాలెం గ్రామం నుండి వైయస్సార్సీపీ మండల అధ్యక్షులు తాడోజు జనార్దనచారి, నాతాల రామిరెడ్డి, సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు వివిధ గ్రామాల నుండి టీడీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ, మండల ఉపాధ్యక్షులు షేక్ అలీ సాబ్, నాయకులు కొండమీది గోపయ్య, ఒగ్గు నాంచారయ్య, భూక్య బీమ్లానాయక్, తక్కలపల్లి మధు, ఆయా గ్రామాల కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక మెజార్టితో బొల్లం మల్లయ్యయాదవ్‌ని గెలిపించాలి



మోతె, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): అధిక మెజారిటీతో బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్ అన్నారు. కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మండల అధ్యక్షులు శీలం సైదులుయాదవ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బూత్ కమిటీ, వార్డు కమిటీ నియామకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ కమిటీ వార్డు కమిటీ సభ్యులు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ పార్టీ మేనిఫెస్టో గడపగడపకు ప్రచారం చేయాలని, ప్రతీ కార్యకర్తలకు ఓటర్ జాబితాపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 40 రోజులు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేసి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ అరే లింగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ మద్ది మదుసుదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శివరంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, రావిపహాడ్ ఎంపీటీసీ సంద్ర పద్మమధు, సర్వారం సర్పంచ్ పురుషోత్తం రావు, కోదాడ నియోజక సోషల్ మీడియా అధ్యక్షురాలు మంజుల రెడ్డి, సిరికొండ గ్రామ ఇంచార్జి సతీష్‌రావు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జానిపాషా, ఉపసర్పంచ్ మదు, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం



ఆలేరు, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): ఆలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిలయ్య అన్నారు. గురువారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో బీర్ల ఐలయ్య సమక్షంలో ఆలేరు మున్సిపల్ 4వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ గుత్తా శమంతకరెడ్డి, తోపుడు బండ్ల యూనియన్ బరిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో 150 మంది బీఆర్ఎస్, బీజేపీ నుండి అయిలయ్య చేస్తున్న సేవలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని, కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, కర్రే అజయ్, జహంగీర్, మల్లెల శ్రీకాంత్, సిరిగిరి సాగర్, అంగడి ఆంజనేయులు, బీజన బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ అలంకారంలో అమ్మవారు



రాజాపేట (ప్రభాతవార్త): శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహ దాత దాచేపల్లి శ్రీనివాసులు స్వరూప దంపతులు పూజల్లో పాల్గొనగా పూజారి మేదరిమఠం ప్రవీణ్ అమ్మవారి అలంకరణ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, చిన్నారులు, రాజాపేట ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం



రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన తాళ్లపల్లి పోచమ్మ కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ గురువారం రూ.5వేలు నగదు ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఊట్కూరి అశోక్ గౌడ్, చలమల్లపల్లి లక్ష్మణ్, కోయ మధు, సంగేమ్ వేణు, సాధనబోయిన శంకర్, బచ్చలపల్లి సత్యం, రమేష్, లక్ష్మీనారాయణ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మీ దేవిగా కనకదుర్గ



పెన్‌పహాడ్, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): దేవి శరన్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి మంటపాల్లో శ్రీ మహాలక్ష్మీ దేవిగా భక్తులకు కనకదుర్గ దేవి దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా మహిళలకు ఎంతో ఇష్టమైన ఈ అవతారాన్ని దర్శించిన మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద స్థానిక వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో మహిళలు పూజలు నిర్వహించారు. మాలధారణ చేసిన భక్తులు భజనలు ఆటపాటలతో కనకదుర్గ దేవి నామ సంకీర్తనలు చేశారు. నేడు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు అమ్మవారి చీరలను వేలం వేయనున్నట్లు పురోహితులు తెలిపారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డికోటిరెడ్డి శ్రీవాసవి దంపతులు, సర్పంచ్ మామిడి వెంకన్న, నాగమణి, దంపతులు, కేసరి శోభ రంగారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## పోలింగ్ స్టేషన్‌లో వసతులు కల్పించాలి




నిడమనూరు, అక్టోబర్ 19 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లలో మౌళిక వసతులు కల్పించి ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో వసతులు కల్పించాలన్నారు. వసతులు లేని పోలింగ్ కేంద్రాలను నోడల్ అధికారి ఆయనకు సూచించారు. ఎన్నికలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వెంకటయ్య, సరోజ్, తఫీక్ అహ్మద్, ప్రమీల, ప్రమోద్‌కుమార్, రాజిరెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికే పట్టం కట్టాలి: చైర్మన్



ఆలేరు, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పిలుపునిచ్చారు. గురువారం రోజున ఆలేరు మున్సిపల్ 12వ వార్డులో ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం సెక్రటరీ జనరల్ వస్పరి శివ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కోదిమల ఎలందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బాలస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆత్మ చైర్మన్ జల్లి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మిర్యాలలో ఎన్నికల ప్రచారం



నూతనకల్, అక్టోబర్ 19, (ప్రభాతవార్త): మండల పరిధిలోని మిర్యాలలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మిర్యాలతో పాటు లింగంపల్లిలో ప్రచారం చేస్తూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి బీఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్నెం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై ప్రచారం

మోటకొండూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోట్ల యాదయ్య ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోట్ల యాదయ్య మాట్లాడుతూ .. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని కుటుంబం అంటూ లేదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో సైతం ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మూడవ సారి గెలవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్, ఎం.డీ.బురాన్, ఎగ్గిడి కృష్ణ, బోట్ల శ్రీనివాస్, గంధమల్ల మధు, పన్నాల కృష్ణారెడ్డి, బుగ్గ బాస్కర్, బొబ్బల బుచ్చిరెడ్డి, బోట్ల శంకర్, మల్లేష్‌మిత్ర, కృష్ణారెడ్డి, గౌరయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు

గుండాల ప్రభాతవార్త: వైరుధ్యాలు వదిలారు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో దూసుకుపోతున్నారు. అది ఎక్కడో కాదు ఆలేరు నియోజకవర్గంలో వివరాల్లోకి వెళితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రస్తుతం టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు వైరుధ్యాలను పక్కనపెట్టి ఒకే పార్టీలో ఉండడంతో బిఆర్ఎస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపి తరహాలో విపక్షాల ఎత్తులకు పైఎత్తుల వేస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.. విపక్ష పార్టీల నేతల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ గత తొమ్మిదేళ్ల పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అంకురార్పణ చేసిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి తిరుగులేని విజయం సాధించే దిశగా ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌లు ప్రచారం ముందుకు పోతున్నారు. గత ఐదేళ్ల కాలంలో ఎంతప కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏ గ్రామానికి అయినా చిల్లిగా అభివృద్ధి చేసిన దాఖలాలు ఉంటే నిరూపించాలంటూ బూడిద బిక్షమయ్య గౌడ్ గ్రామ గ్రామాన ఆరోపణ అస్త్రాలు ఎక్కు పెడుతున్నారు.



పార్టీల తారతమ్యమైన లేకుండా గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ గ్రామాల రూపు రేఖలు మార్చే అందుకే ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధుల నుంచి రూ.25లక్షలు మంజూరు చేసిన విషయం మర్చిపోయి విపక్షాలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణ చేస్తూ ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారం చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దుమ్మెత్తు పోస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గులాబీ శ్రేణులు సైనికుడు పని చేయాలని బిక్షమయ్య గౌడ్ గ్రామ గ్రామాన ప్రచార నిర్వహించే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు

తుర్కపల్లి ప్రభాతవార్త: టీపీసీసీ ప్రధాన కార్యదరి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ 6 గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, పల్లె ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, సీనియర్ నాయకులు పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల యాదగిరి, పర్వతం రాజు, పలుగుల జనార్ధన్, పలుగుల సత్యం, పలుగుల శ్రీనివాస్,




బెజ్జనబోయిన నర్సింలు, పోగుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

–గంధమల్లలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోనియా గాంధీ 6 గ్యారంటీ స్కీం పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం


తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ధర్మారం, రాంపూర్, పొట్టిమర్రి తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికులు వలె పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి పల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు యాదవ్, యస్‌సిసెల్ ఉపాధ్యక్షులు మహేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నాయకత్వంతోనే విజయం సులభం

వలిగొండ ప్రభాతవార్త: బూత్ స్థాయి నాయకత్వంతోనే ఎంతటి విజయాన్ని అయిన సాధించవచ్చును అని కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరాం రెడ్డి అన్నారు. గురువారం శ్రీరాం రెడ్డి మండలంలోని మాందాపురం నాలుగొల్లగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలోని బూత్ స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరించి, బీఆర్ఎస్ ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు, సర్పంచ్ ఉలిపే మల్లేశం, బద్దం సంజీవ రెడ్డి, బెలిదే నాగేశ్వర్, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్, పాలకర్ల వెంకటేశం, కాసుల వెంకన్న, మెద అంజయ్య, పరందాములు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి




## నియోజకవర్గ బిఆర్ఎస్‌వి సెక్రెటరీ జనరల్‌గా రాసాల ఐలేష్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్‌వీ సెక్రెటరీ జనరల్‌గా తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామానికి చెందిన రాసాల ఐలేష్ యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా గురువారం డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం డిసిసిబి చైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖల రమేష్, గులాని వెంకటేష్, కుంభం దినేష్, బాగా మల్లు శ్రీకాంత్, జూపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

వలిగొండ ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై పట్టణంలో మల్లెపల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మల్లెపల్లికి చెందిన 30 మంది యువకులను పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు పెల్లెర్ల సహదేవ్, పడమటి కిషన్, పల్లెర్ల నవీన్, గట్టు శ్రీ, గొల్ల రిషి, మనోజ్, రాకేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, దొంతరబోయిన నరేష్, ఎస్సీ సెల్ ఎడవెల్లి శాంతికుమార్, పల్లెర్ల రాంచందర్, బుంగమట్ల సుధాకర్, ఈలూప నర్సింహ, బల్లురు నరేష్‌రెడ్డి, మన్నెం ప్రకాష్‌రెడ్డి, యూర శ్రీశైలం, ఎండీ.అప్రోజ్, సొలెపాక బిక్షపతి, సత్యనారాయణ, భరణి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త: తుక్కపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మారుపాక బిక్షం, ఉపాధ్యక్షుడుగా ఎరుకలి స్వామి, సంఘపాక దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా బర్మా శంకరయ్య, కోశాధికారిగా బడిక నరసయ్య, యూత్ అధ్యక్షులుగా ఎరుకలి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా శనిగరం నవీన్, నోముల ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ, శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ పాపయ్య, గ్రామ సర్పంచ్ దయ్యాల రాజు, ఉప సర్పంచ్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీఅశ్వద్ధనారాయణస్వామి శాంతి కళ్యాణ మహోత్సవం

## శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదవరోజు శ్రీవిజయదుర్గ ఆలయంలో అత్యంత వైభవంగా సాంప్రదాయసిద్ధంగా భక్తి శ్రద్ధలతో శ్రీఅశ్వద్ధ నారాయణస్వామి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీవిజయదుర్గాలయ అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 14వ వార్డులో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, నాగండ్ల శ్రీధర్, కొణతం చిన వెంకటరెడ్డి, కె.సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, చిత్తలూరు పెద సైదులు, కొణతం రాంరెడ్డి, జెల్లా నాగేశ్వరరావు, ఆకారం వెంకటేశ్వర్లు, కుంకు శ్రీనివాసరావు, పోల విశ్వనాథం, కందికొండ శ్రీనివాసరావు, రాచకొండ అంజయ్య, పోతుగంటి సత్యనారాయణ, గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల పరిధిలోని డిఎం కుంట గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కస్నార్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఖదీర్, సేవా నాయక్, రమేష్, శివ, ఫణి, పంగ శివ యాదవ్, కుమార్, చింటు, అంజి తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త




## సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న వరిపైరును కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పారేపల్లి శేఖరావు కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదినుండి 16వ తేది వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో కాలువల చివరి భూములకు నీరందక వరి పైరు ఎండిపోతుందని పొట్టదశలో ఉన్న వరికి నీటిని విడుదల చేసి పంటనుకాపాడాలని ఆయన కోరారు. రైతులు ఈ వానాకాలంలో బోర్లు, బావులు వేసుకున్నారని తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావుల్లో నీళ్లు లేక పైరు ఎండిపోతుందని ప్రభుత్వం చెపుతున్న విధంగా 10 గంటలు కరెంటు వరుసగా రాకపోవడం ద్వారా పారిన పొలం వరిమళ్లీ పారి కిందికి నీరు దిగక వరి ఎండిపోతుందని అన్నారు. పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టిన రైతుకు వరిపొలం ఎండిపోయి దిగుబడి రాకపోతే రైతు అప్పులపాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట చేతికి వచ్చే వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలోవిడుదల చేసి పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిపిఎం నాయకులుపాతూరి శ్రీనివాసరావు, కుంకు తిరుపతయ్య, మర్రి నాగేశ్వరరావు, గుర్రం యేసు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌డిఏ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

నేరేడుగుమ్మ 19 ప్రభాతవార్త




నేరేడుగుమ్మ మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు శరత్‌కుమార్ కేతావత్ మాట్లాడుతూ 1100 మంది వివోఏలుగా పనిచేస్తున్నారని వారికి తొమ్మిది నెలలుగా గౌరవ వేతనం డిఆర్‌డిఏ అధికారులు మంజూరు చేయడం లేదని ప్రభుత్వం మంజూరు చేసిన గౌరవ వేతనం చెల్లించడంలో జిల్లా అధికారులు అలసత్వం వహిస్తున్నారని దసరా పండుగ సమీపిస్తుండడంతో కుటుంబాన్ని పోషించలేక వివోఏలు ఇబ్బంది పడుతున్నారని మానవత్వంతో ప్రభుత్వం మంజూరు చేసిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించకుంటే డిఆర్‌డిఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను మహిళలకు చేరవేయడంలో వివోఏల పాత్ర చాలా కీలకమని ఆయన అన్నారు. డిఆర్‌డిఏ అధికారులు ప్రభుత్వం మంజూరు చేసిన గౌరవ వేతనాన్ని చెల్లించకుండా వివోఏలను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. మహిళ అభ్యుదయ కోసం కృషి చేస్తున్న వివోఏల గౌరవ వేతనాన్ని చెల్లించకుండా అధికారులు అలసత్వం వహించడం మంచిది కాదని ఆయన అన్నారు.

## వైభవంగా సహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం దసరా శరన్నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా సహస్రనామ పారాయణములు, సామూహిక కుంకుమార్చనలు, అలంకరణలు, హోమములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. సాయినాధుని ఆలయంలో పల్లకీ సేవఉత్సవములు, హారతులు, అభిషేకములు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, సుమారు 100 ద్రశర్మతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చల్లూరులో గొంగిడి ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గురువారం గొంగిడి ఫౌండేషన్ సభ్యులు అనారోగ్యంతో మరణించిన బడే బాలరాజు కుటుంబానికి రూ.2500 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సామల రమేష్, గుంటి కృష్ణ, గంగు రాజిరెడ్డి, సట్ట విజయ్, గంధమల్ల వెంకటేశం, లింగాల రాజు, గ్యార నాగరాజు, సొల్లేటి స్వామి, పాడో స్వామి, ఆముదాల అజయ్, కొండపాక లక్ష్మీపతి, బండపల్లి మధు, కూతురు నరసయ్య, గుంటి బాలు, సట్ట ప్రశాంత్, కోట పవన్, ఎర్ర స్వామి, శివ, ఆముదాల విజయ్, బండపల్లి వెంకటేశం, పరుశరాములు, గ్యార రమేష్, వారి కుల పెద్దలు పాల్గొన్నారు.

## సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యాపేట, నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్, మఠంపల్లి మండల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం మఠంపల్లి మండలంలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా భీల్యానాయక్ తండా, కొత్తతండా, రాంచంద్రాపురంతండా, సుల్తాన్‌పూర్ తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించగా 60 లీటర్ల నాటుసారా, 3వేల లీటర్ల బెల్లంవాష్, 3 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అదేవిధంగా మేళ్లచెరువు మండలం హేమ్లతండా నుండి టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై తరలిస్తున్న 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడులు నిర్వహిస్తున్న సమయంలో అధికారులను అడ్డుకుని దూషించినందుకుగాను ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య,వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, ధనుంజయ, నాగయ్య, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అమ్మవారికి 72 తులాల వెండి కిరీటం బహుకరణ

నిడమనూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో నెలవై ఉన్న అమ్మవారికి గ్రామానికి చెందిన కట్టం చిన్న వెంకటయ్య మంగమ్మ దంపతులు గురువారం 72 తులాల వెండి కిరీటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోషం శ్రీను, నాగలక్ష్మి, శ్రీనివాస్‌శర్మ, మోహన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం అందజేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలో మరణించిన శ్రీరాములు మైసయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కనకయ్య, కోటయ్య, సత్యం, లక్ష్మయ్య, పోచయ్య, లింగం, దాసు, నాగయ్య, కృష్ణ, సత్యం, కృష్ణ లక్ష్మణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మైండ్ గేమ్‌తో మోసపోవద్దు,మంచి మెజార్టీ సాధించుకుందాం

త్రిపురారం,19అక్టోబర్, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో పలు రాజకీయ పార్టీల నుండి ఆయా రాం, గయారాం వరవడి కొనసాగుతుందని, వాటిని బూచిగా చూపించి కొందరు మైండ్‌గేమ్ ప్రచారాలు చేస్తున్నారని , వాటిని నమ్మకుండా పార్టీ అభ్యర్థి విజయం కోసం సమిష్టిగా పనిచేసి మంచి మెజార్టీ సాధించుకుందామని ట్రైకార్ చైర్మన్, నాగార్జున సాగర్ భారాస ఎన్నికల ఇన్చార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో భారాస మండల అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ప్రతినిధులు,బూత్ కమిటి కన్వీనర్‌లు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రిపురారం మండలం నాన్ కాంగ్రెస్ అని , చైతన్యవంతమైన ఇక్కడి ప్రజలు అందరూ బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని బలపరిచిన చరిత్ర ఉంద ˇన్నారు.ప్రతిపక్షపార్టీల అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు. పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు ,నాయకులు ,అనుబంధ సంఘాల బాధ్యులు ,ముఖ్య కార్యకర్తలు ,బూత్ స్థాయి సభ్యులు ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి సమన్వయంతో పనిచేసి భారాస అభ్యర్థి భగత్ విజయాన్ని కాంక్షిస్తూ పనిచేయాలన్నారు. కులమాతాలకు అతీతంగా ప్రజలను చైతన్యపరిచి



భారాస ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత ఉపఎన్నికల్లో కంటే అత్యధిక మెజార్టీతో బూత్ స్థాయిలక్ష్యాలను నిర్దేశించుకుని బలహీనవర్గాల అభ్యర్థి భగత్ గెలుపును కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, భారాస రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, నాయకులు రామచంద్రయ్య, కామర్ల జానయ్య, పామోజు వెంకటాచారి, జిల్లా రైతుబంధు సమితిసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు,,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓట్లేసిన పాపానికి ఆలేరుకు దరిద్రం

రాజాపేట ప్రభాతవార్త:

రెండుసార్లు ఓటు వేసిన పాపానికి ఆలేరు నియోజకవర్గానికి దరిద్రం పట్టిందని, ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత కోట్ల రూపాయల ధనం అర్జించిందే కానీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని ఆలేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ధ్వజమెత్తారు. రాజాపేట మండలంలో మొల్లగూడెం గ్రామం అనంతరం రాజాపేటలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రజలను నిర్దేశించి మాట్లాడారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కదుదుల నగేష్‌లు మాత్రమే ప్రజలకు సేవ చేసి ధనార్జనపై దృష్టి పెట్టలేదని అన్నారు. ఓడిపో తా ననే భయంతో రోడ్ల నిర్మాణంతోపాటు పలు పనులను చేపడుతూ ఇప్పటివరకు దూరంగా ఉన్న నాయకులు ప్రజల వద్దకు వచ్చి లేనిపోని ప్రేమలు నటిసున్తన్నారని ఆరోపించారు. దోచింది దాచిపెట్టుకొని ఎన్నికల ముందు పంచేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆరోపించారు. ఓటు అడిగితే నైతిక హక్కును బిఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని అన్నారు. సేవ చేసే భాగ్యం కల్పిస్తే రాజాపేట మండలంలోని శాశ్వత పనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, సేవకుడిలా ఉంటానని బీర్ల ఐలయ్య అన్నారు. బుడిగే పెంటయ్య మాట్లాడుతూ.. యువతలో పూర్తిగా నిరుత్సాహం ఉండడంతో గొంగిడి యువసేన పేరుతో గ్రామాలలో తిరిగే ప్రయత్నం చేస్తున్నారని, రఘునాథపురం మండలంగా ప్రకటించాలని కోరితే మూర్ఖులుగా గొంగిడి సునీత వర్ణించారని అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యను గెలిపించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రాంతీయత రెచ్చ గొట్టేలా గొంగిడి సునీత ఆలేరు నియోజకవర్గంలోని మండలాల మధ్య చిచ్చు పెడతుందని ఆరోపించారు. అనర్హులకు పార్టీ నాయకులకు రాజాపేట మండలంలో పథకాలు అందజేయడంతో ప్రజలు తీవ్రంగా నష్టపో తున్నారన్నారు. మనకోసం మన నా యకుడు వచ్చాడు అంటూ రాజాపేట మండలం యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలలో అధికార బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన పాపానికి రాజాపేట మండలంకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఎలాంటి పదవులు లేని బీర్ల ఐలయ్య కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తుండగా ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన జీవితాలు బాగుపడుతాయని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ ఇన్చార్జి ఐరేని నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చెడదీపు అంబాభాయి, సిల్వేరు బాలరాజు గౌడ్, బొంత సుధాకర్, రఘునాథపురం రమేష్, బల్ల యాదేశ్, పారుపలనఇల మాజీ సర్పంచులు గౌర బక్కయ్య, శీతాల వీరయ్య, పాల చైర్మన్ నర్సింలు, జాల ఉపసర్పంచ్ నర్సింలు, కుర్రారం పాండవుల బసవయ్య, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు బీర్ల శంకర్, బిర్రు లవన్, మైనార్టీ నాయకులు, మహిళలు, యువకులు, రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సత్కరించి స్వాగతం పలికారు.

## నిర్ణయించిన ధరల మేరకు రేట్లు ఉండాలి

సూర్యాపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త:

అభ్యర్థుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉపయోగించు ప్రచార సామాగ్రి ధరలు జిల్లా కమిటి నిర్ణయించన మేరకు మాత్రమే ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల సామాగ్రి ధరలు, ఎన్నికల పరికరాల మొదటి విడత ర్యాండమైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిని సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హె గ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు వివి ప్యాడ్స్, ఈవీఎంల రాండమజైషన్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు పాత కలెక్టరేట్ నందు సాయంత్రం 3 గంటలకు వివి ప్యాడ్స్, ఈవీఎంల ర్యాండమజైషన్ పూర్తి చేసి నాలుగు నియోజకవర్గాలకు తరలించి స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందని, ఈవీయంలు తరలించినప్పుడు అన్ని పార్టీల ప్రతినిధులు వాహనాల వెంట వెళ్లి పరిశీలించవచ్చని, అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టములు అమర్చడం జరిగిందనితెలిపారు. అదే విదంగా అభ్యర్థులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉపయోగించి ప్రచార సామాగ్రి ఈ నెల 12న వివిద రాజకీయ పార్టీల సమక్షంలో నిర్ణయించిన రేట్ల ప్రకారం మాత్రమే ఉండాలన్నారు.



తెలంగాణ రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యవహాయాన్ని నమోదు చేయడానికి మాత్రమే ఈ రేట్లు పరిగణంలోకి తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైక్, సౌండ్ సిస్టం అనుమతి కొరకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగభూషణం ,ఆర్‌అండ్‌బి ఈఈ యాకోబ్, డిఎం రాంపతి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేశ్వరరావు, సత్యనారాయణ , రమేష్, గోపి, స్టాలిన్ , ఎన్నికల సూపరిడెంట్ శ్రీనివాసరాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## రూ.2లక్షల 20వేలు స్వాధీనం డిఎస్‌పి వెంకటగిరి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో గురువారం పోలీసులు జరిపిన తనిఖీల్లో సుమారు రూ.2లక్షల 20వేల నగదు పట్టుబడినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా నాగార్జునసాగర్ విజయపూరికాలనీలో చేసిన వాహన తనిఖీల్లో నగదు పట్టుబడిందన్నారు. అడవిదేవులపల్లి,మిర్యాలగూడ రూరల్ స్టేషన్ల పరిధిలో రూ.4200 మద్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రూ.50వేలకు మించి అదారం లేకుండా నగదు తరలించరాదని, మద్యం సరఫరా చేయ కూడదని హెచ్చరించారు.

## గాదరి కిషోర్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు

మోత్కూర్ ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ విజయం తధ్యమని, వారిని అడ్డుకునే శక్తి కాంగ్రెస్, బీజేపీకి లేదని యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ.. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో 65 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలించింది కదా ఎందుకు అభివృద్ధి చేయలేదు అని విమర్శించారు. దత్తప్పగూడెం గ్రామం 10 సంవత్సరాల ముందు ఎలా ఉంది, ఇపుడ్డు ఎలా ఉందో గ్రామ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను విస్మరిస్తే బీఆర్ఎస్ వచ్చాక కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామాలు అభివృద్ధిలో దసుకుపోతున్నాయని అన్నారు. గత ఎన్నికల్లో గాదరి కిషోర్‌కుమార్‌కి 368 ఓట్లకు పైగా మెజార్టీ సాధించినందుకే గ్రామంలో రూ.6కోట్లతో సీసీ రోడ్లు, ప్రభుత్వ దావకాన, పశువుల దావకాన, కకమ్యూనిటీ హాల్స్, రైదు వదేఇక, పాఠశాల భవనం, మోరీలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు మన గ్రామంలో జరిగాయని, ఇవన్ని గాదరి కిషోర్ కుమార్ ఎన్నిక తర్వాతనే వచ్చాయి అన్నది వాస్తవం అయితే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్‌ని మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోన్నబోయిన రమేష్, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కొండ సోమల్లు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, ఎంపీటీసీలు ఆకవరం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో వ్యయ పరిశీలకులదే కీలక పాత్ర

సూర్యాపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఎన్నికల నిర్వహణలో వ్యయ పరిశీలకులదే కీలక పాత్ర అని జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు ఉన్నారు. గురువారం కలెక్టరేట్లోనే ఎన్ఐసి హాలు నందు సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఆడిట్ బృందాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని క్షుణ్ణంగా పరిశీలించుటకు మెలుకులు ,విధానాలను తెలుసుకొని ఉండాలని ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థి 40 లక్షల గుమించకుండా ప్రచారం కొరకు వెచ్చించవచ్చని ,భారత ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు వ్యయ పరిశీలన పకడిబందీగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. డిసెంబర్ ఐదో తారీకు నుండి జనవరి 4వ తేదీ లోపు అభ్యర్థులు ఖర్చుల వివరాలు తెలపాలని కలెక్టర్ అన్నారు. బృందాలు షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో వ్రాయాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి వారీగా రిజిస్టర్లు పెట్టుకోవాలని తప్పనిసరిగా అభ్యర్థి ప్రత్యేక ఫైల్, ఎక్స్పెండిచర్ రిజిస్టర్, షాడో రిజిస్టర్ తప్పకుండా ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలు రెండు రోజులలో సమర్పించకుంటే నోటీసులు పంపాలని కలెక్టర్ తెలిపారు .పోటీ చేయు అభ్యర్థులు వారి ప్రచార సమయంలో చేసిన ఖర్చుకు సంబంధించిన లెక్కలను సక్రమంగా నిర్వహించ వలయునని, ఎన్నికల నిర్వహణ నమోదు సక్రమంగా జరుపుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో డిఎం మార్కెటింగ్ శర్మ ,డి ఎల్ పి ఓ సూర్యాపేట వి సాంబిరెడ్డి, ఎన్నికల ఖర్చు ,అకౌంటు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మర్రిగూడ,19అక్టోబర్, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక విజయ ఫంక్షన్ హాల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శివన్నగూడెం , లక్ష్మీపురం ప్రాజెక్టులు పూర్తయితే రానున్న రోజుల్లో తెలంగాణలో మరో కోనసీమలా పచ్చగా కళకళలాడుతుందని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేసేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టేందుకు కార్యకర్తలు నాయ కులు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న మునుగోడులో నిర్వహించే సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మర్రిగూడ ఎంపిపి మోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేశ్‌గౌడ్, జెడ్పీటిసి అసోసియేషన్ సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటి మాజి చైర్మన్ బంటు



జగదీశ్వర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ బచా రామకృష్ణ, సీనియర్ నాయకులు మునగాల వెంకటేశ్వర్‌రావు, దళిత బంధు జిల్లా అధ్యక్షులు లతంగి నరసింహ, సహకారసంఘం చైర్మన్లు బాల నరసింహ, పందుల యాదయ్యగౌడ్, మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్ నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్, హరికృష్ణ, ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.




## డాన్‌బోస్కో కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**చండూరు,19అక్టోబర్, ప్రభాతవార్త:**



స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని ,బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉందన్నారు. ప్రకృతిలోని పుష్పాలను దైవంగా భావించడం జరుగుతుందని ఈ బతుకమ్మ తెలంగాణ ప్రజలందరికీ సంతోషాలను ప్రసాదించాలని,వారి జీవితాలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.కళాశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆనందంగా బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో రమేష్, వినోద్‌కుమార్,శ్రీనివాస్, కృష్ణయ్య, మహమూద్, కిరణ్ కుమార్, అధ్యాపకులు అనిత, మాధురి, సోమేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**మర్రిగూడ,19అక్టోబర్, ప్రభాతవార్త:**



తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ , బిజెపి పార్టీలనుండి కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ఐతరాజు గణేష్,ఐతరాజు శంకర్‌లతోపాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శంకర్ , శివన్నగూడెం సహకార సంఘం చైర్మన్ బాల నరసింహ, ఎంపిటిసి సరితా నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది శంకర్, నవీన్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## కలుషితం అవుతున్న కృష్ణాజలాలు

**మర్రిగూడ,19అక్టోబర్, ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని దేవుల తండావద్ద కృష్ణజలాలు కలుషితం అవుతున్నాయి, గత కొన్ని నెలలుగా అక్కన మెయిన్ పైపు లైను లీకై నీరు కలుషితం అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. పైపులకు మరమ్మత్తులు చేయకపోవడంతో కలుషితం అయిన నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ, అనారోగ్య బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. మురికినీటిలో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాలకు నిలయంగా మారుతున్నాయని తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దేవుళ్ల తండాకు అంతంపేట నుండి వెళ్లే మార్గం కంపచెట్లు ,గుంతల రోడ్డుతో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

## గర్భిణిలకు న్యూట్రికిట్స్ పంపిణీ

**'నాంపల్లి ,19అక్టోబర్, ప్రభాతవార్త:**



నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఏడుగురు గర్భిణి స్త్రీలకు గురువారం న్యుట్రి కిట్స్ అంద జేశారు. ఈ బాక్సు లలో ఖర్జూర, మదర్ హార్లిక్స్, పౌడర్ బాక్సులు,నెయ్యి, బెల్లం పల్లి పట్టీలు, ఐరన్ టానిక్ ఉంటాయని తెలిపారు. ఈ కిట్స్ 14నుండి 26వారాల గర్భిణిలకు పిహెచ్‌సిలో , 27నుండి 34వారాల గర్భిణిలకు ఏరియా హాస్పిటల్, లేదా, జిల్లా ఆసుపత్రుల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చేయూత

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**




అనారోగ్యంతో బాధపడుతూ జీవనం దుర్భరంగా గడుపుతున్న మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి రుద్రారం కృష్ణయ్యకు రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచింది చిరుమర్తి చేయూత ఫౌండేషన్.గురువారం చేయూత చైర్మన్ చిరుమర్తి మనోజ్ సూచన మేరకు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని నెమ్మాని గ్రామంలో ఐకెపి పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు బుర్రి సుజాత గురువారం ప్రారంభించారు.రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని డిఆర్‌డిఒ కాళిందిని అన్నారు.కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎమ్ నాగేశ్వరరావు, ఎమ్మార్వో పద్మ, ఎంపిడిఒ యాదగిరి, ఏపిఎమ్ డి.మైసేశ్వరరావు, ఏపిఒ యాదయ్య, ఆర్ఐ తరున్,జెపి విజయ్ భాస్కర్, పిఎస్ రమేష్, టిఏ కృష్ణవేణి, సిసిఎస్ ఏఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, విఏఓ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా అబ్బయ్య

**మర్రిగూడ,19అక్టోబర్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం ప్రచార కార్యదర్శిగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ,ఇందుర్తి గ్రామానికి చెందిన ఏరుకొండ అబ్బయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అబ్బయ్య తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్య నాయకుల ఏకాభిప్రాయంతో ఆయనను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించి , నియామక పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి రామలింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ గురువారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారికి రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అమ్మవారికి కాసుల హారతి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారికి సాయంత్రం పూజలో మహిళా భక్తులందరూ గులాబి రంగు వస్త్రాలు ధరించి కాసులతో కూడిన మంగళహారతులతో అమ్మవారికి నీరాజనాలు సమర్పించారు. ముక్తకంఠంతో అమ్మవారి స్తోత్రాలు పఠించారు. కార్యక్రమంలో అర్చకులు, మండల పట్టణ ఆర్యవైశ్యులు భవానీ మాలాధరులు పాల్గొన్నారు.

# మహాచండీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గ దేవి



**మఠంపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త :**మండలకేంద్రంలోని కనకదుర్గనగర్‌లో వేంచేసియున్న కనకదుర్గ ఆలయంలోని అమ్మవారు గురువారం మహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. మండలవ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు భకు_్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండువగా అలంకరించారు.

# జిల్లాలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు

## - ఎస్‌పి రాహుల్ హెగ్డే



**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లాలో అన్ని రహదారులలో పటిష్టమైన, కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి డబ్బు తరలించకుండా పోలీస్‌శాఖ ఆధ ్వర్యంలో చెక్‌పోస్ట్ ఏరా ్పటు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డె అన్నారు. గురువారం హుజూర్‌నగర్ సర్కిల్ కారా ్యలయంను ఆయన సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి పాత నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నికల సందర్భంలో ఘర్షణలు జరిగిన గ్రామాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా యువత గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీస్ వారితో సహకరించి ఎన్నికలు నిర్వహించడానికి సహాయపడాలన్నారు. ఎన్నికల్లో అనవసరమైన తగాదాల్లో గొడవ పడి కేసులు, రౌడీషీట్ నమోదు లేకుండా చూసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు ఓటర్లను మద్యం, డబ్బులతో ప్రలోభాలకు గురి చేయ కుండా పోలీస్‌శాఖ అ ప్రమత్తంగా ఉందన్నారు. ఈనెల 31న సిఎం కెసిఆర్ సభ స్థల పరిశీలన, రక్షణ ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని పోలీసు లకు పలు సూచనలు చేశారు. అలాగే సిఎం పర్యటన కోసం వచ్చే పారా మిలటరీ సిబ ్బంది వసతి కోసం షాదీఖానా, వాసవిభవన్, టౌన్‌హాల్ బిల్డింగ్ లను ఆయన ఈ సందర్భంగా పరిశీలిం చారు.ఆయన వెంట సిఐ రామ లింగారెడ్డి,కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడి ్డ,పోలీస్ సిబ ్బంది ఉన్నారు.

# 31న సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి





### - సభస్థలాన్ని పరిశీలిస్తున ్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఎన్నికల ఇంఛార్ ్జ విజయసింహారెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఈనెల 31న హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రామస్వామిగట్టుకు వెళ్లే రహదారిలో గతంలో సిఎం పర్యటన ప్రదేశంలోనే మరోసారి సిఎం కెసిఆర్ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి ఎన్నికల ఇంఛార్ ్జ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లా డుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా 42 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈనెల 31న మధ్యాహ్నం 1 గంటకు సిఎం కెసిఆర్ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మన రా ష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానం ఎప్పుడు దోచుకోవడం దాచుకోవడమే అన్నారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత వాగ్దానాలతో, హామీలతో అధికారంలోకి రావడానికి కుయుక్తులు పన్ని ప్రజలని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని కొత్త పథకాలను, హామీలను కాగితాలమీద ప్రకటించి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నారని విమ ర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని బిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించి మూడవసారి సిఎంగా కెసిఆర్‌ను ఎన్నుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దొంగ రాజకీయాలు మొదలు పెట్టారని ఆయన మోసపూరిత, దుర్మార్గ రాజకీయా లకు ఈ ప్రాంత ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెపుతారన్నారు. ప్రజల మధ్య ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమైన తనకు ఈ ప్రాంత ప్రజలు తమ ఓటుతో గెలిపించి సిఎం కెసిఆర్‌కు మద్దతు తెలపాలన్నారు. నియోజకవర్గకేంద్రంలో జరిగే సిఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఆశీర్వది ంచాలని కోరారు. ఆయన వెంట నాయకులు జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కడియం వెంకటరెడ్డి, కుక్కడపు గురవయ్య, గుండా బ్రహ్మారెడ్డి, చీకూరి రాజు, కెవిఎన్.రెడ్డి, ఇలవల గోపీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సీ-విజిల్ పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం : కలెక్టర్



**సూర్యాపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘనలపై పౌరుని చేతిలో సి.విజిల్ యాప్ ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.విజిల్ యాప్‌కు సంబంధించిన ఫ్లెక్సీని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డేతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్ పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిందని అన్నారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించడంతోపాటు ఫ్లయింగ్ స్కాడ్స్‌తో అనుసంధానం చేశారని అన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియచేయడం జరుగుతుందని తెలిపారు . ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్కాడ్‌కు సత్వరమే చేరుతుందని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు, నాయకుల అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై సామాన్య పౌరులు సైతం నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించి ఫ్లయింగ్ స్వాడ్‌తో అనుసంధానం చేయడం జరిగిందని ఎవరైనా కోడ్ ఉల్లంఘించినా, రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఓటర్లకు డబ్బులు, మద్యం, బహుమతులు పంచినా ఆ వివరాలతో నేరుగా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచార సమయంలో అనుమతులు లేకుండా లౌడ్ స్పీకర్లు వాడినా, ర్యాలీలు తీసినా, నిబంధనలు ఉల్లంఘించినా, కుల, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేసే వెసులుబాటు ఈ యాప్ ద్వారా కల్పించారని తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇప్పటివరకు 60 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్లే స్టోర్‌కు వెళ్లి సీ-విజిల్ యాప్ అని టైప్ చేయగా.. 8.41 ఎంబీ ఉన్న యాప్ డౌన్‌లోడ్ అవుతుందని అన్నారు. యాప్‌ను ఓపెన్ చేసి భాషను ఎంచుకోవడం తదుపరి అక్కడ సూచించే వివిధ నిబంధనలను అంగీకరిస్తున్నట్లుగా టిక్ చేయాలని అనంతరం సీ-విజిల్ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అనే యాప్ సెల్‌ఫోన్ స్క్రీన్‌పై కనబడుతుందని వివరించారు. ఈ యాప్‌లో ఎన్నికల సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ ఉల్లంఘనలు పొందుపరుచవచ్చునని , ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన 10 నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని 100 నిమిషాల వ్యవధిలో చర్యలు తీసుకుంటారని యస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, డి.యస్.పి. నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి,డి ఇఇ ఆశోక్ ,తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా
తిరుమలగిరి, తిరుమలగిరి రూరల్, నాగారం, శాలిగౌరారం
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం వార్త ఆర్ఎమ్
ఉమ్మడి నల్గొండ జిల్లా
సెల్ : 8008003364